వెల ప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

వార్షిక చందా రూ. ౬ | నవంబరు ౫ వ తేది ౧౯౩౬ గురువారము | అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ | త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౫౧

షా. శ ౧౩౫౫ = శ్రీధాతసం॥ ఆశ్వయుజ బ॥ ౭ గురువారము = ౧ దై ౧౩౪౬ ఫ.

స్పెయినులో పోరాటము

శ్రీయుత రావి నారాయణరెడ్డిగారు

స్పెయినునందు ప్రస్తుతము ఘోర సమరము జరుగుచున్నది. ఈయుద్ధము జూలైమాసమునం దారంభమై, మూడు నాలుగుమాసములు, ఎనే గడచినప్పటికిని, త్వరలో సమాప్తిజెందు చిహ్నములేమియు కనబడుటలేదు ౧౯౩౬ ఫిబ్రవరిలో ఎన్నుకొనబడిన ప్రజాకక్షి [పాపులర్ ఫ్రంటు] ప్రభుత్వముపై సైనికనాయకులగు జెనరల్ ఫ్రాంకో, జనరల్ మొల్లా మొదలగువారు తిరుగబడిరి. ఇటలీ, జర్మని, పోర్చుగల్ మొదలగు దేశములయందుండునట్టి ఫాసిస్టు ప్రభుత్వమువంటిదానినొకటి స్పెయినునందుగూడా స్థాపించుట వీరియాదర్శము కావి, ముసలోని, హిట్లరులవలె నిది స్పెయిను విప్లవనాయకులకు సులభసాధ్యము కాలేదు దీనికి స్పెయినునందలి ప్రత్యేకపరిస్థితులును, అచటి ఆర్థికనిర్మాణము, అచ్చటిప్రజాసముదాయమునకుండు చైతన్యము కారణములు. విప్లవమారంభమై మూడుమాసములు దాటుచున్నప్పటికిని శాంతిచిహ్నములేవు, ప్రభుత్వాధీనమునందుండినవారి జయమునకు అపజయమునకు పట్టణములు లేకయు ప్రభుత్వముల సంగ్రహము నేటికినిగా లేదు.

ఈయుద్ధముయొక్క యథార్థలక్షణములను తెలిసికొనవలెనన్నచో, స్పెయిను ఆర్థికనిర్మాణమును, రాజకీయపరిస్థితులను బాగుగా తెలిసికొనుట అవసరము. గనుక కొన్నివిషయముల నీక్రింద వివరించుచున్నాను.

భూగోళము

స్పెయిను ౧౯౫౦౦౦ మైళ్ల వైశాల్యముగలిగి, మెడిటరేనియను, అట్లాంటికు సముద్రముల మధ్యస్థానమునాక్రమించియున్నది. ఇది యూరోపుఖండమునందలి మూడవపెద్దరాజ్యము ఫ్రాన్సుదేశముకంటె కొలదిగ చిన్నదియును, ప్రపంచయుద్ధానంతరకాలమునందలి జర్మనీకంటె పెద్దదియునైనప్పటికిని, పైరెండుదేశములకంటె తక్కువజనసంఖ్యగలదైయున్నది

జర్మని జనసంఖ్య ౬,౫౭,౦౦,౦౦౦

ఫ్రాన్సుజనసంఖ్య ౪,౦౨,౦౦,౦౦౦

స్పెయినుజనసంఖ్య ౨,౪౦,౦౦,౦౦౦

దేశమునందలి ఆర్థికదుస్థితి దేశముయొక్క విచిత్రప్రకృతియే ఈతక్కువజనసంఖ్యకు కారణములు. స్పెయినునందు ఎక్కువభాగము మెట్టభూములచేనిండియుండి, కొన్నిప్రదేశములయందిభూములు పర్వతపంక్తులుగా పరిణమించును మెట్టప్రదేశములయందు, కష్టములు తక్కువ.

ఎక్కువవనము నదీప్రవాహములయందును, సముద్రపుతీరములయందును, నివసించియున్నది ఈ ప్రదేశములనుండియే గొప్పపర్వతములచే వేరుగానుండుటచే రాకపోకలకు సరియైన యనుకూలములేర్పడకపోవుటచే వీనియందు నివసించువారి ఆర్థికపోషణములందుండియు, (ప్రత్యేక) [illegible] ఆర్థికజీవితమునందును, ఎన్నియో భేదములు గాంచనగును. దేశజనసంఖ్యకు తగినవసతులులేనిదిగాదు. విభిన్నప్రాంతములయందుండువారి విభిన్న భాషలచే వీరు సమైక్యత చెందకయున్నారు [illegible] సమీపవర్తులై యుండవలసిన [illegible] వారు.

మాడ్రిడు [Madrid] స్పెయినుదేశముయొక్క ముఖ్యపట్టణము దక్షిణమునందు పెద్ద జమీందారీ లెక్కువగాగలవు ఈశాన్యభాగమందు చిన్నభూస్వాములును, మాడ్రిడుగాక ఇతర గొప్పపట్టణములు, దక్షిణోత్తరములందుండు రేవు లయందుండుటగలవు. మధ్యదేశమునందు ముఖ్యపట్టణముల సంఖ్య మిక్కిలితక్కువ.

ఆర్థికపరిస్థితులు

స్పెయిను ఆర్థికముగా వ్యవసాయికులదేశము ౨౪,౦౦,౦౦,౦౦౦ జనసంఖ్యలో సుమారు ఎనిమిదిలక్షలమంది వ్యవసాయమునందును, మూడులక్షలు పరిశ్రమయందును నున్నారు.

వ్యవసాయపద్ధతులు అతిపురాతనమైనవి భూమి ఎక్కువభాగము కొందరి భూస్వాముల యాధీనమునందున్నది అట్టిభూమినిదున్ను రైతులు బానిసలు ౧౧౦౦౦౦౦ భూస్వాముల యాధీనమందు ౪౭,౬౦,౦౦౦ యకరముల భూమిగలదు నియంతలు,౩౨,౪౦౦,౦౦౦ యకరములు ౧౧౦౦౦౦ భూస్వాములుమాత్రము పొంది యున్నారు. మిగతా పదిలక్షల జనసంఖ్యకు ౧౧,౨౦౦,౦౦౦ యకరములుమాత్రము ఆధారమునందుగలవు. ౧౯౩౨ సంవత్సరమునందలి సర్వేలవలన తెలిసినది, రైతులలో నూటికి ౯౦మందికి ౨౫ ఎకరములకంటె ఎక్కువనొకనికిని ఆధీనమునందులేకుండెను ఒక భూస్వామి ౨,౫౦,౦౦౦ ఎకరముల భూమిగలిగియుండెను. పెద్దజమీందారీభూములయందు, అభివృద్ధికరమైన వ్యవసాయపద్ధతులు ప్రోత్సహింపబడలేదు ఈ జమీందారీలలో ఎక్కువభాగము వేటమొదలగు వినోదములకొరకై ప్రత్యేకింపబడియున్నవి

పెద్దజమీందారులు, వ్యవసాయాభివృద్ధి నభిలషింపలేదు ఎక్కువపండినచో జనసామాన్యమునందుకొనుశక్తిలేదు గావున,ముడిపదార్థములు విక్రయింపబడజాలవని వీరివాదన జనసామాన్యముయొక్క ఆర్థికసంపత్తి ఎక్కువగుటకు వీరి తమ ప్రత్యేకహక్కులను వదలవలసి వచ్చును గావున, అదిగూడాయిష్టములేదు అభివృద్ధికరమగు సంస్కరణలను భూస్వాములెల్లప్పుడును ప్రతికూలించిరి. వ్యవసాయకులు, పరిశ్రమలు ఇట్టిహీనస్థితియందుండుటకు భూస్వాములేకారణమని వేరె చెప్పనవసరములేదు ఈ కారణముచే దేశమునందలి ౨౦౧౬ పాలు భూమిమాత్రమేవ్యవసాయాధారమున ఉపయోగింపబడుచున్నది అందులో నాలుగవభాగము ప్రతిసంవత్సరము ఉత్పత్తి మిక్కిలి తక్కువ. వ్యవసాయమునకై ఆధారమగువారు జనసంఖ్యలో నూటికి ౭౦మంది పండినపంట మొత్తమునజనసంఖ్యను పోషింపజాలదు

భూస్వాములు భూములను ఇతరులకు కౌలుకిచ్చెదరు, వారితరులకిచ్చెదరు ఈవిధముగా భూమినిదున్ను రైతునకును, భూస్వామికినిమధ్య ఎందరో మధ్యవర్తులుత్పన్నమయ్యెదరు వీరికందరికిని లాభములు లభింపగా రైతుకుమిగులునది అతిస్వల్పము కొంతకాలమువరకే భూమిరైతు ఆధీనమందుండుటచేగావున భూమిని అభివృద్ధిజేయుటయందతనికి అభిలాషయుండెడు

నిరాధారులైన ముప్పదిలక్షల రైతులు దుర్భరమైన పేదజీవితమును గడిపెదరు భూమి బొత్తిగాలేని వ్యవసాయప్రకూలీల జీవితపరిస్థితులింతకంటెహీనము స్పెయినునందు చలామణియగు నికెల్ను పెసెటా [Peseta]యనబడును. ౧౯౩౦ సంవత్సరముకంటెముందు కార్మికుల దైనికవేతనము మూడు పెసటాలుమాత్రముండెను కబాల్లిరో [Caballero] కార్మికమంత్రిగానున్నకాలమునందీవేతనము పదిపెసటాలవరకు పెరిగినది అటుతర్వాతవచ్చిన అభివృద్ధి ప్రతీకారప్రభుత్వ పరిపాలనయందు రెండుపెసటాలవరకు తగ్గింపబడెను

క్రైస్తవదేవాలయమగుచర్చి ఎప్పుడును వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధి ఉద్యమములకు ప్రతికూలించినది ప్రతీకారులతో నేకీభవించి, పరిశ్రమాభివృద్ధికి ఆటంకము కలుగజేసినది

పరిశ్రమలయందలి కార్మికుల దైనికవేతనముగూడా మిగులస్వల్పము దినమునకు వారికిగూడా రెండు లేక మూడు పెసటాలు లభించును

విద్యాభివృద్ధి

విద్యాభివృద్ధి స్పెయినునందు, ఆశ్చర్యముగా వెనుకబడియున్నది ౧౯౩౦సంవత్సరమున, నూటికి ౪౦మంది జనముమాత్రము విద్యావంతులైయుండెను గ్రామములయందు అవిద్య నూటికి ౭౦ మందివరకు బోయినది ముఖ్యపట్టణమగు మాడ్రిడునందుగూడా ౧౯౩౦ సంవత్సరమున ౪౫౦౦౦ బాలబాలికలు విద్యనభ్యసింపకుండిరి అజానా, ప్రధమప్రభుత్వ పరిపాలనయందలి, సామ్యవాద విద్యాశాఖమంత్రి, ౧౦ ౦౦౦ పాఠశాలలుస్థాపించెను అటుతర్వాతనేలిన ప్రతీకార ప్రభుత్వము వీనిలో, ఎక్కువసంఖ్యను మూయించివేసెను

స్పెయినునందలి జనసామాన్యపు దుర్భర దారిద్ర్యమును అచ్చటిభూస్వాములనియొపురోహితులయొ సుఖజీవనముతో పోల్చిన, తారతమ్యము,ఆశ్చర్యము\ కలిగించును బ్యాంకు అఫు స్పెయిను (The bank of Spain) ౧౬౦౦ భూస్వాములు, పురోహితుల స్వంత ఆస్తి. బ్యాంకియందలి ౧౭౭మిలియనుల పెసటాలలో ఎక్కువభాగమువకు వీరేయజమానులు గత తొమ్మిదిసంవత్సరములలో, బ్యాంకుసంనుండి వేయిమిలియనుల, పెసటాలు వీరికి లాభములరూపకముగా లభించినవి ౬౦౦౦/౦ కంటె ఎక్కువ లాభములు

సమరపక్షములు

ఈఅంతర్యుద్ధమునం దొకపక్షమున, రిపబ్లికన్లు (Left republican) సామ్యవాదులు (Socialists) కమ్యూనిస్టులు(Communists) అనార్కో సిండికాలిస్టులు (Anarcho [syndicalists] మరియు పాపులరుఫ్రంటు (Populerfront) కుజెందిన ఇతరపక్షములుగల ప్రభుత్వసైన్యము-మరొకవైపు క్యాథలికుచర్చి [Cathalic church], సైనికాధికారులు. భూస్వాములు, మరియు ఇతరప్రతీకారులకుజెందిన విప్లవసైన్యములును గలవు మొరాకో యందలి మహమ్మదీయమూర్ సైనికులు సుమారు ౨౫,౦౦౦ కూడా జనరల్ ఫ్రాంకో పక్షమున యుద్ధముసలుపుచున్నారు

నీతిబాహ్యమైనచర్చి స్పెయినునందు,భూస్వాములలోను ఫ్రాంజీపతుల [Capitalists] లోనందరికంటెగొప్పది. దీనియాధీనమందు, బ్యాంకులు, పరిశ్రమసంస్థలు, ఇండ్లవస్తులు, మరియు మొరాకోయందు కొన్ని గనులుగూడా గలవు. ౧౯౩౦సంవత్సరమువరకు విద్య దీనియాధీనమందేయుండెను జనసంఖ్యలో అర్ధభాగముతో విద్యావిహీనతయుండెను ప్రజలయభివృద్ధి కార్యక్రమమునందుచర్చి బాధ్యతారహితముగా వర్తించినది భూస్వాములతో,నేకీభవించి ప్రజాసముదాయప్రతీకారికలను అణగద్రొక్కెనది

విప్లవమునందు పాల్గొనుచున్న సైనికాధికారులందరును, భూస్వాములకుటుంబములకు జెందినవారు స్పెయినుల మెరికా యుద్ధానంతరము ఎక్కువగానున్న అధికారులసంఖ్య నేటివరకును తగ్గింపబడలేదు ౧౦,౫౦౦౦ సంఖ్యగలసైన్యమునందు, ౧౬౦౦ అధికారులుగలరు. ప్రతి ఆరుగురు సైనికులకొక యధికారి చొప్పున ఈ అధికారులందరును అభివృద్ధి నిరోధింపజూచు ప్రతీకారులు [Reactionaries] విప్లవకారులైన ఫాసిస్టులకు వీరే ఆధారము

—— [సశేషము]

భాగ్యరెడ్డిగారికి బౌద్ధమతముపై రుచి

విశాఖపట్టణం సభలో ఉపన్యాసము

విశాఖపట్టణము, అక్టోబరు ౨౨

ఆంధ్రరాష్ట్రీయ ఆదిజన సంపూర్ణ స్వతంత్రీయ ప్రధమ సమావేశము నేడు మునిసిపలు హైస్కూలలో యం వి భాగ్యరెడ్డిగారిఅధ్యక్షతవజరిగెను ఈసందర్భమున అధ్యక్షులవారు హరిజనులకు అన్యమత స్వీకార సమస్యనుగూర్చి ముచ్చటించుచు బౌద్ధమతము స్తమునియు హిందూమతము భారతదేశమంతట ఆవరింపకపూర్వము హరిజనులు బౌద్ధులుగా నుండిరనియు నుడివిరి పిదప సైసభ కార్యవర్గాధ్యక్షుడుగను, బి ఎస్ వెంకటరావుగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి

తెలంగాణా కవుల కొకమాట—మనవి

మంథాల హనుమంతరావుగారు

శ్రీయుత యుగపతిసింహాగారిచే వ్రాయబడిన "తెలంగాణాకవుల కొకమాట" అను వ్యాసము ౧. వర్ణన, ౨. శైలి, ౩. భావము, ౪. భావకవులు, ౫. ఛందస్సు—అను ఐదువిషయములు చర్చింపబడినవి. అందు కొన్నిటికొరకు నాయభిప్రాయమును తెల్పుకొనగోరితిని.

౧. వర్ణన

పూర్వుల సాంప్రదాయ వర్ణనలనగా, కమలము మొదలైన యుపమానములు మున్నగునవన్నియు, వదలవలయునని వారు వ్రాసినారు. ఇంతవరకు ఆంధ్రసంస్కృతములలో కావ్యనియమ నిరూపక శాస్త్రములన్నియు పూర్వకవుల రచనలు ఆధారముగ గలవేకాని ఆధునిక కవుల రచనలగూర్చి వ్రాయబడి యుండలేదు. ఆ శాస్త్రములనుబట్టి కమలాద్యుపమానములను వాడుచున్నారు. అట్లుగానిచో నిక్కముగా వానికి తగిన యుపమానము లేమున్నవి? వానికొరకు ప్రత్యేకశాస్త్రము లైనను కల్పించవలయును. లేనిచో యుపమానములు పూర్తిగ వదలివేయవలయును. ఆధునిక కాలమున నూతన వర్ణనలు పాశ్చాత్య విద్వాంసులు వాడియుందురేమో. కేవలము తెలుగునేర్చిన వారికి యాభావములు లభింపజాలవు. పరకొకకన్నమే సంభవించిరి. పూర్వప్రయోగములు కాలముయొక్క మార్పువలన రుచించవు. ఇప్పటివి వీరికి తెలియవు. నిజమేమందువని యందురేమో. మహానుభావులగు ఉభయభాషా పరిజ్ఞానులు యిప్పటి కనుకూలములగు పదసంపదలు నిఘంటువులు చూడామణులు, అలంకార ఛందశ్శాస్త్రములను అనుగ్రహించిన కవితాంకురులకు భిన్నభిన్నమతములు తీర్చెదరు.

శ్లేషయమకాదులనగూర్చి శ్రీయుతులు వ్రాసినది సమంజసమని తోచినది కాదేమో? పూర్వకాలము దేశదేశముల కొకభాషగాయుండి భాషాపోషకులు తుదకు కృషీవలులుగూడా యొకమాటగానుండువారు. ఇప్పుడన్ననో యనేకభాషలు చేర్చిగాని పూటగడవదు. కనుక పూర్వప్రబంధములు అర్థమగుచున్న చదువుటకూడా దుష్కరముగానుండు ఈకాలమున రుచించునెట్లు? కావుననే అవసరమైయున్నదని వ్యాకర్తగారి యభిప్రాయము నాయభిప్రాయమని తోచినది.

౪. భావకవులు

భావకవి గారలయొనర్ను కిలము సంస్కృ-తములేక కేవలము తెలుగులేక మిశ్రమముయుండ జీవించదిసను పాయపడవు. ప్రపంచగోళమునగల వాటినన్నిటిపై దృష్టిసారించి వాటిని సమ్మేళనమొనర్చి చూడవలయునుగాక. వారుపీరు వ్రాసినవాటినిచూచి వ్రాయతలచిన, వ్యాకర్తగారు "వర్ణన"అనుశీర్షికలో వ్రాసినటులే వారింగినవారికెందరు చెందుదురు వర్ణనలలో భాగుండనిని యనిమాత్రము భావకవులకు పనికివచ్చునా? ఒకడు వ్రాసినది మరియొకడు వ్రాయరాదుగదా! వీటినిమాత్రము చూచుటెందులకో తెలుపగోరితిని. ఇప్పటివారు యిప్పటిగ్రంథములనే కొనవలయునేమో యిది వాదితీతము.

౫. ఛందస్సు

పూర్వులు శ్రీనాథఅప్పకవులు నూతనమార్గము మార్పులొనర్చుటచేత దానిని అతిక్రమించుటచే వారడొచ్చిరి. ఇప్పటివారు యిప్పటిమార్గము నేలవిడతురు! దేశమున గౌరవించుడు అని వాడుచుందురు. ఉపదేశముతో పనిలేనివని తోచినది.

ఎన్నియో శతాబ్దములనుండి, ప్రపంచమాదిగా బోధమిన సంస్కృతిముపకు కాళిదాసాదులు కుమారసంభవ రఘువంశాది నాటకములను తామునేటికి జీవించియున్నవారుగా గనబడుచున్నారు. తర్వాతి తెలుగుకాలమున గ్రంథములను తెనుగులోమార్చి అర్థవాదినామంబులతో కీర్తిగాంచిరి. ఇప్పడీమనకాలాన కావ్యపోషకులు కలరో లేరో, కథలు, కల్పనలు, భావగీతికలు మాత్రమునకైనను వ్రాయజాలినబలము లేదు. సంస్కృతతెలుగు పురాణగ్రంథములచూచుటవలననే కలిగినదని తలంచుచున్నాడను. నేమంచివయికముందువారేమి వ్రాయుదురో ఆలోచించుకొనుచుగాక కాలానుగుణ్యముగా స్వతంత్రించియును మారుచుండును. కాని దాని మహానుభావులు సాయపడిన వాటిని నేడేయగును. కావున భాషాభిమానులారా మనము నిరసించక మా తానకించుచదకొనటేసంస్కృత భాషను మొదట పోషించుకొని తెనుగును సాయకారిగాగాని ఏద్రివాయు తలంచినఫలించునని తోచినది. ఏభాషనైనను తప్పుమోటిలాపి యొకదుండినగాని ప్రకాశింపదు.

ఇట్లు

ముకాల-హన్మంతరావు

ప్రణయశోఖ

—భాస్కరభట్ల కృష్ణారావుగారు

అస్తోనేకరుకొంద వల్లన్ని చెలిమేయ
నవు జల్ల నే జల్ల తెంతెల్లవారె,

పై చరణాల్ని [illegible] ఈచరణాల్నే జపిస్తూ కాలంగడుపుతూవుంటాను. అజ్ఞాతుడైన ఆకవిచిత్రించిన దృశ్యాన్ని మననం చేసుకుంటూవుంటే నామట్టుకు నాకు వొళ్ళుపులకరిస్తుంది పిచ్చిగా మళ్ళీనీతో వారాత్రి చెలివద్దకు కొకపోయినా చివరకి మనతోటలోని ఫౌంటెన్ (Fountain) దగ్గరైనా గడపాలని హృదయం ఆవేదనపడుతుంది. భావాలనే చల్లనీళ్ళని—రాత్రిళ్ళంతా వాకిళ్ళపైన వాకిళ్ళంచల్లుకొని—ధ్గలున తెలతెల్లవారుతూవుండగా తోటలోంచి మేడపైకి వెళ్ళి—రాత్రిళ్ళు నిద్దురలేకుండా గడిపినందుకు అలసటచేత—మొహాలు కడుక్కునేందుకుకూడా శక్తిలేకపోవడంవల్ల లాంఛనానికి కడుక్కొని—ముంచుకు మళ్ళీపోకళ్ళి పెడిల్చగక్కా కాఫీతాగి—పడకకుర్చీలల్లో విరసంగా మేనువాల్చి—కన్నుని కలుకుంటూ కంతనిద్దర పోవాలనిపిస్తూవుంది—హారాజా! రావ్హూ, నూతనశక్తితో, నూతనోత్సాహంతో ఈచల్లగా కానీవస్నెలల్నీ నాతో కొన్ని రాత్రిళ్ళు అనుభవించేందుకు! "ఊహపైయూహలల, అట్టులుబ్బియొగవే ఊతలూగించువాఖోల హృదయనాక"

ఇదివరలో "విరహ"మంటే యేమిటో నాకు అర్థంకాకపోయేది. విరహ మనుభవిస్తూన్న వాళ్ళని చూస్తే కొంచంగా అసహ్యించుకునేవాన్ని కూడా. అప్పట్లో విరహమంటే కవులూ, రచయితలూ సృష్టించిన భావనాప్రపంచపు బూటకమనిపించేది. జవిసయాన్ని గూర్చి నీతో యెన్నోమార్లు హేళనగా చర్చించానుకూడా. నాపృచ్ఛలకి జవాబుగా నీవునవ్విన చిరునవ్వులు యిప్పుడు నాకు అర్థమౌతూవున్నాయి.

మొన్న సాయంత్రం ఆరుగంటలకి యేమీ తోచకపోతే సుసీయింటికివెళ్ళా నుద్ధాలూనింది. ఆలిస్—యెప్పుడూ ఆయ్యాస్ఫూర్తితో తరచుగా సుసీయింటికివెళ్ళి గంటలకొరకైనా హెచ్తో మాట్లాడుతూవుండడం తెలుసుకదా—ఆ ఆయనయువొచ్చిందె సుసీయింట్లోలేదు. సిమ్లాకొనుక్కోవటానికి చీరలంగడికి వెళ్ళిందని యింట్లోఉన్న వాళ్ళు చెప్పింది. మొరటిమాలు హాలునుమాటలతరువాత ఆ అమ్మాయి తన హాలపరాన్ని సంగతి నాకు దీర్ఘ ఉపన్యాసమిచ్చింది. ఉపసంహారంలో ప్రశ్నల్ని ప్రస్తులా, హాసగాంభీర్యంతో చివరకి నా విసురించి నాఅభిప్రాయం అడిగింది రాజా! ఫలన్నేహంచేసిన ఆ అమ్మాయికి పురుషుల ప్రవృత్తినిగురించి యేమనిచెప్పను? మరీ నీలాటి ఆనోన్యానురాగంతో మెలిగేవ్యక్తి నాకు లక్ష్యమైనప్పుడు. నన్నుగానన్న "నీప్రేమపథము నీవు ఏకరువుపెట్టావు కాని నాజీవితంలో జటుకు నీవు వర్ణించినటువంటి కన్యకావ్యక్తి నాకు తటస్థపడలేదని జవాబుచెప్పి యింటికి తిరిగొచ్చా. జీవిత ప్రథమ సోపానంలోనే మహత్తరంగా గాయపడ్డ అవ్యక్తి—నీలాంటి ప్రేమైకజీవుల్ని ఆమెజీవితంలోకి ప్రవేశపెట్టినా అర్థంచేసుకోలేదనే జంకువల్ల అట్లా ఇవాదివ్యాల్చి వొచ్చింది పాపం ఆమెపట్ల నేను తగినంత సానుభూతి చూపనందుకు యెంతనొచ్చుకుంటానో.

యెల్లుండి పౌర్ణమి శశి సంపూర్ణకళాకాంతితో ప్రపంచమంతా తెల్లనివెలుగులు వెదజల్లుతుంది ఆవెలుగులకొంత నాటకొనుండెల్లోదూర తప్పు హృదయంలో అణగారివున్న "విరహా"న్ని రేపుతుంది "విరహం" హృదయంలోని ఒడలోగ్నిని రెచ్చగొస్తుంది. పర్యవసానం తీవ్రవాంఛ ఈ వాంఛ శరీరంలో జాగరితమయ్యే వరాలబాధ కాదు. నీనికి పరమలక్ష్యం నీసాన్నిధ్యం నా స్వప్నశరమా! నీరాకకోసం నిరంతరం నిరీక్షిస్తూవుంటూ

బహిరంగ విజ్ఞప్తులు

మధిర రిజిస్ట్రారు ఆఫీసులో లంచములు

ఈ తాలూకాలో ఏ రిజిస్ట్రారు [illegible] సామాన్యముగా దస్తావేజులు వ్రాయించుకొను టకు మధిరకు వచ్చి యిచ్ఛవృత్తి గాగల [illegible] వ్రాయించుకొందురు. దస్తావేజులు వ్రాయుట కు [illegible] రు ౧-౦-౦ నుంచి రు ౩-౦-౦ మూడురూపాయీల వరకు తీసుకొను చుందురు. [illegible] వారి అఫీసు [illegible] దస్తావేజు తీసుకొని చూచి ఖర్చులు (లంచము గవర్నమెంటు ఫీజు [illegible]) [illegible] లేదని [illegible] గా చెప్పును. ఇచట లంచము పద్ధతి గవర్నమెం టు ఫీజు [illegible]. కొన్ని పెద్ద పెద్ద మొత్తములకు [illegible] [illegible]

[illegible] బహిరంగముగానే [illegible] రైతులు [illegible]

[illegible]

[illegible] లంచ [illegible] రిజిస్టరు చేయించుకొనవలెనన్న, ఏమీ [illegible] రిజిస్టరీ చేయించుకొనుటకు వచ్చి [illegible] రిజిస్టరీ చేయిం [illegible] [illegible] రైతుజనులు తెలియమిపలన [illegible]

ఒక రైతుబిడ్డ
మహాదేవపురము.

ఆలంపూరు తాలూకాలో కఱవు

ఆలంపూరు [illegible] గోలకొండ పత్రిక సంపాదకులకు —

మహాశయా,

మా తాలూకాలో కఱవు చే ప్రజలు చా లా పీడింపబడుచున్నారు. కఱవు పరిస్థితులను గురించి క్రిందవివరించుచున్నారు. అనుగ్రహించి తమ పత్రికలో ప్రకటింపగలరని ప్రార్థన.

[illegible] తాలూకా [illegible] [illegible]

మాసములో [illegible] [illegible]

పుల్లూరు, [illegible] మొదలయిన గ్రామాలలో

గిరిషలఅక్రమవ్యాపారములు రైతులకు నష్టములు

[illegible] [illegible] రైతులు [illegible]

(రవ [illegible])

[illegible] తాలూకా రైతులు

(సంతకములతో)

తెలంగాణా వార్తలు

తెలంగాణా డైరీ

శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు "నిజాంరాష్ట్రపరిపాలనము"ను గ్రంథమును ప్రచురించి ఆంధ్రులకు మంచియుపకారము చేసిరి ఆంధ్రరాష్ట్రములో కూడ శ్రీ చెరుకువాడ వేంకటనరసింహం[బందరు]గారు వ్రాసిన "శాసనసభలు"ను పుస్తకము తప్పితే మద్రాసు రాష్ట్రపరిపాలనమును గురించి వివరించు గ్రంథమగుపడుటలేదు అందుచేత రెడ్డిగారి గ్రంథము మిక్కిలి యుపయోగకారియని చెప్పవచ్చును ఆగ్రంథములో రెండు విషయములు లోపింపబడినవని నాయుద్దేశ్యము ఒకటి తెలంగాణాజిల్లాల భూగోళపరిస్థితులు యుండవలయును ఆధునిక ప్రపంచనాగరికతలో భూగోళశాస్త్ర మగ్రస్థానము వహించుచున్నది 1914లో కైజరుచక్రవర్తి జర్మనీయుద్ధమునకుదింపుటకు పూర్వము ఆయుమసంవత్సరములు ప్రపంచభూగోళమును అతిసూక్ష్మముగ గ్రహించియుండెనని తెలుపబడెను భూగోళమువాగా లౌకికదర్పణ మన్నమాట కనుక తెలంగాణపు భూగోళవివరణ ముండవలయును రెండవకూర్పులో యీవిషయముపై యోచింపవచ్చును తర్వాత పుస్తకము "నిజాంరాష్ట్రపరిపాలనము"ని నామకరణము చేయబడినను ఆంధ్రరాష్ట్రములోని పంద్రెండుజిల్లాలనుగూర్చి రెండుమూడు పుటలలో స్వరూపమును చూపవచ్చును

ఇప్పుడు నేను చెప్పబూనినవిషయమేమియన ప్రతిసంవత్సరాదిని "తెలంగాణా డైరీ" ప్రచురింపబడవలెనని ఇందుకు కేంద్రకార్యకారిణీసంఘమువారు తలపెట్టవచ్చును దానిలో "నిజాంరాష్ట్రపరిపాలనము"లోని విషయములు చాలా అందులో చేర్చవచ్చును డైరీవలన ఎంతెంత ప్రచారము జరుగునో నేను వర్ణింపజాలను ఈవిషయము నాచరణలో బెట్టుట ముఖ్యావసరము

సువర్ల శ్రీరామనృసింహం

[కె వ పేజితరుభాయి]

వారు, తరుపరి ౫౦౭౪ నొప్పల కోటావేయుచుండిరి ఈసంవత్సరమునుంచి ౫౧౨౫౦౦ నుల వేయుట మొదలుపెట్టిరి ఇంకను సంవత్సరములు గడచినకొలది ౫౨౦౦ ౫౨౫౫,౫౩౦ పౌనులవరకుగూడా పాదుమీరి వేసుకొనగలరు ఇప్పటికే అసలుకోట ౫౧౨౫౦ కలు మటితారంవగయిరాల క్రింద ౬౭ పౌనులకున్న మొత్తం ౫౨౦౦ పౌనులవరకు కోటవేసుకొనుచున్న రైతు బాగుపడుటయట్లుంచి కుటుంబపోషణజరుపుకొనుటకూడా కష్టతరముగా నేయున్నది రూపాయికి పదపౌనులకాలమాదిరిగా ప్రత్తిగక ఎన్నిపౌనులు వేసికొనవలయునో సర్కారువారు అన్నిగిర్నీలకు ఆర్డరుజారీచేయించి, అమలునందుపెట్టకలందులకై సర్కారువారిని రైతులు ప్రార్థించుచున్నారు

ఇట్లు, ప్రతుంబాక వెంకటప్పయ్య
మహాదేవపురము

ఆంధ్రోద్యమ ప్రచారము

నల్లగొండజిల్లా ప్రచారకుని నివేదిక

౯-౧-౪౬ మొ॥ ౧౬-౧-౪౬ వరకు

శ్రీ ముత్తవరపు వర్సయ్యచౌదరిగారు (నివాసం కొప్పుగల్లు, తా॥ హుజూరునగరం) ౫-౧-౪౬ తేదీ తమ వాగ్దత్తానుసారం యావజ్జీవసభ్యత్వ విరాళమును అనుగ్రహించినారు.శాశ్వత సభ్యకోటియందు విరాళధనమును ఒకేసారి పంపువారలలో వీరే ప్రథములైయున్నారు

భువనగిరిలో

ఈగ్రామమున ప్రజాహితకార్యము ఎన్నివిధములనో యొనర్పగలమహాశయులు ఎందరో నాగరికాగ్రగణ్యులున్నారు

ఆదిలో "పరబ్రహ్మాంధ్ర భాషానిలయము"ను పేరుతో నడయించి

౪౩౪ గ్రంథములతో దినదినాభివృద్ధిజెందుచు ఈమధ్య "విజ్ఞానాంధ్రభాషానిలయ"మను నామాంతరముగలదిగా మారినది జనసంఖ్య ౭౦౦౦ ఉన్నను, నెల ౧కి ఒకరూక్యముచందా ఇచ్చువారు ఇద్దరు పావలాచందానిచ్చువారు ౨౪మంది రెండణాలొసంగువారు ఇద్దరో మాత్రమే ౧౯—౨౦ నెలలనుండి ఎవ్వరుచందానము నమగ్రహించుటలేదు గ్రంథాలయావస్యకత, తదున్నతివిధిగూర్చి దీపావళీవిశేషలు మొదలగు విషయములు యువజనముకు కుద్బోధింపనైనది

సభ

గ్రంథాలయభవనమందు సాయంత్రం ౫ ఘంటలకు సామాన్య సభాసమావేశపరచబడినది గ్రంథాలయాధ్యక్షులు ఆంధ్రజనసంఘ కార్యనిర్వాహకులును గ్రామాంతరం వెళ్లుటచేత భవిష్యద్గ్రంథాలయాభ్యుదయమును గూర్చి మరిఒకమహాసభను సమావేశపరచుటకు తీర్మానింపబడినది.

సిరిసిల్ల తాలూకలోని పైరు నష్టము

[విలేఖరి]

కొలము

లక్ష్మీపురం ౨౦-౧-౪౬ ఫ

చిత్తకార్తె పూర్తిగ వరుపునిచ్చినది ఎండమిక్కుటముగ కాయుచున్నది ఒకపెద్దవర్షమునకై యెదురుచూచుచున్నారు దాహారము, పెద్దలింగపురములో మూడురోజులక్రిందటగొప్పవర్షము కురిసెను మొత్తముమీద ఈకాలుకొ ప్రజలందరు వర్షమున కెదురుచూచుచున్నారు

పైరు

నువ్వులు బహువర్షములచే జానెడుపెరిగి ఏడెనిమిది కాయలుకాచినవి వెనుక అలికినవారిచేనులు మధ్యరకముగనున్నవి జొన్న మిడుతకొట్టుగ మిగిలినది బహువర్షముచే దున్నలేదుగాని, మిక్కుటముపైనగడ్డి మొలచి, గజముపెరిగి చిన్నకంకపెట్టినది తరచుగా అంతకొటకపోయినది పెసలు, పురుగుతినగ మిగిలినది పేనుచేదక్కినది, అనుకూలముగఫలించినది మక్క, కోహినీలోపడ్డవి మంచిగపండినవి ఆరుద్రలో అలికినవాటికి కొంచము రోగముతగిలి సగముపంటపండినది. అలసెంత, అమితవర్షముచే మక్కకోతకువచ్చినపుడు అదిప్రాతపూయ నారంభించెను మక్కతో దానినిగూడ దెలకవేసిరి

మాగాణి పైరు

కోవిదరుఆలుకునపుము అమితవర్షముచే మొలకసగము పడకొట్టుకొనిపోయెను సాధారణముగ అందరిపొలములలోని సారాయము కొట్టుకొనిపోయెను కురిసిన వర్షముచే చాలనష్టమువాటిల్లినది కలుపుదీసినవరిబాగుండి చిత్తఎండచే అంతయు చిటిపోయెను. కొందరివరికి దుంపరోగము, యూడిదిరోగముతగిలి కొడువలిపెట్టకోయకుండ పాడయ్యెను

కర్షకులు తహసీలుదారివద్ద దరఖాస్తుపెట్టుకొనిరి శ్రీవారు గిర్దావరుకుపంపువారుచేసి స్థితి తెలుపుమని ఆజ్ఞఇచ్చిరి.

రైతుల భయము

దసరా పండుగలలో సాత్త్వికపూజలు

[ఒక విలేఖరి]

దూలూర్ ౨౧-౧-౪౬ఫ

జగిత్యాలతాలూకలో చేరిన మాదూలూరు గ్రామంలో ప్రతిసంవత్సరము దసరాపండుగ, దేవిపూజలు రెండుజంతుబలులతో జరిగేవాడుకపుండెను,కాని జీవరక్షప్రచారకమండలివారు సికింద్రాబాదులో "దేవీపూజలలో జంతుబలిచేయక సాత్త్వికపూజలుజరిపిన దేవికిసంతోషకరము"మనిచెప్పిన ఉపన్యాసములను గోలకొండపత్రికామూలమున తెలుసుకొని యిచ్చటిప్రజ యీసంవత్సరం జంతుబలిలేక సాత్త్వికపూజలొనర్చిరి

రైతుల కష్టములు

ఈగ్రామంలో పునాస ఆడిపైరులు సరిగాఫలించనందుకు సర్కారిశిస్తులు యెట్లుచెల్లించుదుమోయని రైతులు భీతిచెందియున్నారు రబ్బిపైరుల కర్షాలుపడక చాలావస్తమైనవి బాగాయితిమోటలు సాగుబాటుయినవి.కానిపైరులకొరకుపొలాలకొరకు అలంకోస్తున్నారు వర్షములేక చెరువులోనీరుఆయిపోయినది ఆబిపైరులు రోగములచేత పీడించబడి నీరులేక పాడగునన్నభయమున్నది

దసరా

తేది ౨౦-౧-౪౬ ఫసలి పర్గికాలూకాలో చేరిన కొందుర్గులో దసరజరిగెను గ్రామమందలిహిందువులందరు సాయంకాలము ౫గంటలకు నరసింహస్వామి దేవాలయమునుంచి బాజబజంత్రీలతో భజనలుచేయుచు గ్రామమునుబయటికివెళ్లి పూజించివచ్చిరి బతుకమ్మపండుగలు బొడ్డెమ్మపండుగలలో బాజాబజంత్రీలతో ఊరేగింపుజరిగినది

మొన్నటి కుంభవర్షము

వరంగల్లు, ఆజూరు ౨౭

ఆజూరు ౨౩—౨౪వ తేదులలో బ్రహ్మాండమైన వర్షములుకురిసినవి. బోనకల్లు మధిరస్టేషనులమధ్య సుమారు ఫర్లాంగుదూరము రోడ్డుపొడ్డగండిబడినది మద్రాసునుండి ఢిల్లీకిని, బెజవాడనుండి హైదరాబాదుకువెళ్లు రైలుబండ్లాగియుండెను ప్రయాణీకులకు చాలాకష్టములు సంభవించినవి తర్వాత పునరుద్ధరణచేయబడుటచేత తిరిగి ౨౭ ఆజూరునుండి యథాప్రకారము రైళ్లరాకపోకలు సాగుచున్నవి

జంతుబలి

ఇక్కడ విజయదశమినాడు రెండుపొట్టేళ్ల మహోరివాడు కల్లుమాత్రము దొరకకపోవుటచే మైనది సిరిసిల్లలో బతుకమ్మపండుగలు పైభవముగాజరిగెను పోలీసులఏర్పాట్లు బాగుండెను.

భువనగిరిలో [illegible]

[illegible]

భువనగిరి ౩౦-౧౦-౪౬

విజ్ఞానాంధ్రభాషా నిలయము.

ఇప్పటిగ్రంథాలయము దినదినము శీఘ్రవృద్ధి చెందుచున్నదనియు చరిత్రాది విషయములు గ్రంథాలయము పైన దృష్టినుంచగా కార్యదర్శిగారును, సహాయకార్యదర్శిగారును విరమించినను బాధకులేకయున్నదని కేంద్రసంఘమునకు వ్రాసుకొనిరట అందుపై జిల్లాప్రచారకులగు శ్రీ యర్ర ఆచార్యగారు దయచేసిరి గ్రంథాలయాధ్యక్షులవారు గ్రామాంతరము వెళ్లియుంటచే కార్యనిర్వాహక సభగావించి గ్రంథాలయము నభివృద్ధికి తెమ్ముకొనవలసినదని ౫ ఘంటలు ప్రసంగము గావించి ప్రోత్సహించివెళ్లిరి. ఈభువనగిరి పెద్దతాలూకాయు, డివిజను గూడనైయున్నది ఇందెందరో ధనవంతులును, విద్యావంతులునగు ఆంధ్రులుండియు గ్రంథాలయమునకీమస్థితిపట్టుట మిగులవిచారకరము దీనిచె విచ్చటిఆంధ్రవిద్యావంతులు విద్యాభిమానము మాపుటలేదనియు, ధనవంతులగు సేటుసాహుకారులు విద్యయొక్క విలువ నెరుంగకున్నారనియు తేటపడుచున్నది ఇదిచాలఅపకీర్తికరము ఇకనైనను భువనగిరి విద్యావంతులు ధనవంతులునగు వైశ్యసోదరులును శ్రద్ధవహించి గ్రంథాలయమునభివృద్ధి పరచుకొని దినదినాభివృద్ధిమున విజ్ఞానాభివృద్ధి గలిగియుండురుగాక

వైశ్యసంఘము

ఇచ్చటిగంజులోని వైశ్యసోదరులందరు దారుమానముక్రింద నొకవైశ్యసంఘము స్థాపించుకొనిరి అందు గాజుల్క్రిష్ణయ్యగారు, తిరుమల్ల లక్ష్మయ్యగారు, ఆల్లాడి నారాయణగారు, శీలపాపయ్యగారు, బచ్చురామయ్యగారు. పెద్దమనుష్యులుగా నేర్పడి, వీరుచెప్పినట్లు తక్కిన వైశ్యులందరును వినవలయునని అందరితో సంతకములుగూడ తీసికొనిరట. ప్రతిమాసమునకు సభగావించి అందులోకి సంబంధించిన మంచిచెడ్డల విచారించుకొనవలయునని ఏర్పాటుచేసుకొని ఒకసభమాత్రమే జరిపిరట తర్వాత యేదోయొక ధర్మసంకటమునకు దానిని సభలో చర్చింతురేమోయనియు, వితంతువివాహచర్చగూడ తలయెత్తునందేమోయనియు, భయముచే సభలనేమానుకొనిరట ఇదియేమివిజమగునో పెద్దమనుష్యులగు వంజాలు ప్రస్తుతదేశకాల పరిస్థితులనేమాత్రము నెరుంగనివారనియు, వార్తాపత్రికాజ్ఞానము లేనివారనియు తేటపడును సభలుజరుగుచో చర్చలుబయలుదేరకమానవా! అవిఅంతగా చిక్కుసమస్యలైతే, తమకంటెతక్కువ అనుభవజ్ఞులను నిత్యసంఘము అవారి తెలవాగైకొనరాదా! అమాత్రమైన ధైర్యసాహసములేనిదే సంఘముస్థాపించుకొనుటయు హాస్యాస్పదముకాదా? స్థాపించియు దానినిర్వహించుకొనకపోవుట అపకీర్తికరముగాన ముఖ్యసభ్యులైన వారలిక నైన శ్రద్ధవహించి సక్రమపద్ధతులతో సంఘమునడుపుకొందురుగాక పూర్వాచార పరాయణులకుమకొనుచు అర్థములేని మూఢాచారములనే పట్టుకొని ప్రాకులాడు చాదస్తులకొద్ద బోదలకిచ్చిపోవుగాక పిరికితనమువిడచి ధైర్యసాహసములతో కాలానుగుణ్యముగా చిక్కుసమస్యలను పరిష్కరించుకొనుచు తమసంఘమును సంస్కరించుకొని ఆదర్శప్రాయులై యుండురుగాక

దేవీనవరాత్రి మహోత్సవము

ఈసంవత్సరము ఈశ్వరసింగుగారి గడీలో ఆశ్వయుజ శు ౧ ను మొదలు దినములు దేవీపూజలు, భజనలు మిక్కిలి ఆనందముగా జరిగెను ఆఖరుదినమున భువనగిరిలోని భజనమండలులవారు వచ్చి మిక్కిలిఉత్సాహమున భజనలు గావించిరి గడీలోని [illegible] ముందలి అగ్రేసరులగు [illegible] [illegible] [illegible]

స్థానికవార్తలు

హైద్రాబాదుస్త్రీల దశమవార్షికోత్సవ సమావేశము

ప్రవేశపెట్టబడి ఆమోదింపబడిన తీర్మానములు

౧వ తీర్మానము
[అధ్యక్షపీఠమునుండి]

నిజాం ప్రభువరేణ్యుడు ప్రత్యేకముగా శిశు చికిత్సశాల నెలకొల్పదలచుటవిని ఈసభ ప్రభువరేణ్యుని మిక్కిలి ప్రశంసించుచున్నది.

౨వ తీర్మానము
[అధ్యక్షపీఠమునుండి]

హైద్రాబాదు స్త్రీలు చాలాకాలమునుండి శ్రద్ధవహించుమ ప్రభుత్వము వారిని కోరుచున్న వాటిలో వితంతూద్వాహశాసనము మరియు బాధబాలరక్షణశాసనము ప్రస్తుతంరాష్ట్రనిరోధశాసనమని పిలువబడుచున్నవి వీటిని అనుమతించినందులకు ఈసభవారెంతయో కృతజ్ఞులు.

3వ తీర్మానము
[అధ్యక్షపీఠమునుండి]

ఇటీవల భిక్షాటననిరోధమునకై చేయబడిన ఆజ్ఞలను మిక్కిలి శ్లాఘించుచు భిక్షుకులకు వసతిగృహముల ఏర్పాటుకూడా చేయుదురని ఈసభవారు నమ్ముచున్నారు

౪వ తీర్మానము
[అధ్యక్షపీఠమునుండి]

ఉస్మానియా విద్యాపీఠపు ఇంటరుమిడియేటు బి.ఏ., మరియు బి.ఎస్సి విద్యాశిక్షణలో పాటు గృహకృత్యనిర్వహణ విద్యకూడా ప్రవేశపెట్టుటకు విచారణసంఘమొకటి స్థాపించి, ఉన్నత విద్యాశిక్షణలో గృహకృత్యనిర్వహణ కూడా విధించవలెనని ఈసభ ప్రభుత్వమువారిని కోరుచున్నది.

౫వ తీర్మానము

ఈదిగువతీర్మానము మిసెస్ శైలజాయార్ జంగుగారు ప్రవేశపెట్టిరి. దీనిని మిసెస్ జమాలొద్దీన్ గారు ఆమోదించిరి.

"నిజాంరాష్ట్రములో నిర్బంధోచిత ప్రారంభవిద్య ప్రవేశపెట్టబోవుచున్నందుకు మిక్కిలి సంతసించుచు, శ్రీయుత వామన్ నాయకు గారి చిత్తుతీర్మానమును సంపూర్ణముగా ఆమోదించుచున్నాము. ఇదియునుగాక విద్యాభివృద్ధి సంఘములో విద్యార్థులస్థితిగతుల నుజ్ఞప్తిలో నుంచుకొనుట ముఖ్యమనికోరుచున్నాము."

"ఈతీర్మానమును నిజాంరాష్ట్రములో అనుచరణకు తేవలయునని కోరుచు, ప్రస్తుతము ఆర్థికముగాగాని వేరువిధముగానిగాని అమలు పరచుటకు వీలుకాదనుకొన్న కేవలము బాల, బాలికలకొరకైనను సాధ్యమైనంత త్వరలో అనుచరణకు వచ్చునట్లుచేసి రాష్ట్రమందుగల విద్యావిహీనతను తుడిచివేయుట ప్రథమము" మిసెస్ రుస్తుంజీగారు ఆంగ్లేయములోతీర్మానము ప్రవేశపెట్టగా శ్రీమతి సీతాకుమారిగారు తెనుగులో ఆమోదించిరి. (ఈసభవారు ఏకగ్రీవముగా అంగీకరించిరి)

౬వ తీర్మానము

బాలుర విద్యవిషయమై తీసు శ్రద్ధయేమాట నిర్బంధముగను, ఉపాధ్యాయులనూ ముఖ్యము సభ కోరుచున్నదని మిసెస్ హాసానువిగారు తీర్మానము ప్రవేశపెట్టగా మిస్ వేంకటసుబ్బగారు ఆమోదించిరి.

౭వ తీర్మానము

మిసెస్ వారమణ వార్కర్ గారు, "యీసభ హైద్రాబాదులో కుష్ఠరోగనివారణమునకు తగువిధానము నాలోచించి రోగులకు గాను సౌకర్యములనిచ్చు గృహములను వారిగురించి శాసనమును గావించి ప్రభుత్వమువారు తగుశ్రద్ధవహించవలసినదిగా కోరుచున్నది" అని తీర్మానము ప్రవేశపెట్టగా మిస్, తస్నీం, మరియు మిస్.యాల్. కాన్సరజాగార్లు ఆమోదించిరి.

ఉస్మానియాపట్టభద్రులసభ

ఆమోదించబడిన తీర్మానములు

పైసభ మహాసభసమావేశము అక్టోబరు ౨౮ తేది ఉదయము ౧౦ గం-౩౦ ని. ప్రారంభమాయెను. ఈరోజు దిగువతీర్మానముల ప్రవేశపెట్టి ఆమోదించిరి.

"ఈసభయొక్క అభిప్రాయము, "దారుల్ ఉల్మూమూ" ను ఉస్మానియా విద్యాపీఠమునకు చేర్చి దీని నిర్వహణవిద్యాపీఠము యొక్క యాజమాన్యమున జరుపుచుండవలెయును" అని మౌల్వి అబ్దుల్ మజీదు సిద్ధీఖి ఎం, ఏ , ఎల్ ఎల్, బి. గారు నొకతీర్మానము ప్రవేశపెట్టిరి. దీనిని డా॥ హమీదుల్లాగారు ఆమోదించిరి. చివరకు అంగీకరించబడెను.

భిక్షాటన నిషేధచట్టము

తర్వాత మౌల్వి అబ్దుల్ రహిమాన్ బి.ఏ. గారు భిక్షాటన నిరోధకశాసనమును సాధ్యమైనంతత్వరలో అచరణకుతెచ్చిన దేశాభ్యుదయమని నొకతీర్మానము ప్రవేశపెట్టిరి దీనిని మౌల్వి వకీరలీఖాన్ బి. ఏ. గారు ఆమోదించిరి. కాని "భిక్షాటన ఒకవృత్తిగామారిపోయియుండినందున ఇపుడు నిరోధనచే వారు చాలా అవస్థపాలగుదురు. కావున వీరికి తగు పోషాదులకల్పించి నిరోధకము అమలుపరచవలెనుండును" అని మౌల్వి మీర్ అక్బరలీఖాన్ బారిస్టర్ గారు చెప్పిరి, దీనికికూడా పి. యల్. హోబే గారు ప్రతిపాలించుచు "పురాతనచట్టము అచరణజరుగకపోవుటచే భిక్షాటనవృత్తిగా మారెననియు, అపురాతనచట్టమునే ఇపుడు అనుసరించిన పేదవృత్తము అములు తేవలసిన అగత్యం పుండదు" అనియు చెప్పిరి. దీనిపై మౌల్వి ఖ్వాజ హమీదుఅహమదు గారు పైమాటినన్నిటిని సవరించగా, తీర్మానము ప్రవేశపెట్టినవారు ఏకీభవించిరి. సవరణకూడా అంగీకరించబడెను.


నిర్బంధప్రారంభవిద్య

ఈసభ నిర్బంధప్రారంభవిద్యను సంపూర్ణముగా కోరుచున్నదనియు, దీనిగురించి చట్టముశాసించవలయుననియు నొకతీర్మానము మీర్ అక్బరలీఖాన్ బారిస్టర్ గారు ప్రవేశపె

(౯వ పేజీలో)

గమనిక

ఈసంచిక ౨ వ పుటలో "తెలంగా ణాకవులకొకమాట-మనవి" అనువ్యాసములో ౨. శైలి. ౩ భావము అను రెండుభాగములు పొరపాటుచే వదలివే యబడినవి రాబోవుసంచికలో ప్రకటిం తుము. గో. ప. సం



గోలకొండ పత్రిక

ధాతనామ సం॥ ఆశ్వయుజ బ॥ ౭

గురువారము

గ్వాలియరు ప్రభువుగారి ఔదార్యము

ఈవారమందు అతివైభవముతో జరిగిన తమ పట్టాభిషేక సందర్భమున, గ్వాలియరు మహారాజుగారు తమసంతో షమును కేవలము వృథాభోగవ్యయము నందుగాక, దీనసంరక్షణార్థ వ్యయమున కు ఆజ్ఞయొసగుటయందును ప్రకటించుట అభినందించదగినవిషయము

వరుసగా అయిదారేండ్లు ఆర్థికదుస్థి తిచే చాల దీనదశలో,చిక్కినకర్షకులలో కొంతవరకైనను, ఊపిరిపోయుటకై దా దాపు ౭౦లక్షలవరకు సంస్థానరైతులు ప్రభుత్వమునకు బాకీపడియున్న భూమి పన్ను అంతయు మాఫీ చేయబడినది

రైతులు ఈవిధముగ తమను నిరం తరముతలపై వ్రేలాడుచుండుకత్తివలె బె దరించుచున్న ఈభారమునుండి తప్పిం చుకొన్నతర్వాత, ఆర్థికస్వాతంత్ర్యమునుసం పాదించవలెననిన కృషివల్ల మంచిఆదా యము పొందవలసియుండును. కృషివల్ల మంచిఆదాయమువచ్చుటకు మానవుని వశమునలేని వర్షాదికాలానుకూలత న టుంచి,మంచిఎద్దులు, మంచి విత్తనము లు, మంచిఎరువు, మంచికృషి ఉపకరణ ములు చాలినంతఅవసరములు కనుక అందు మంచిఎద్దులను, విత్తనములను కొ నుటకు కర్షకులకు వెంటనే అవసరమగు ఋణమునిచ్చుటకై ౨౦లక్షలు ప్రత్యే కించుటకు మహారాజుగారు ఆజ్ఞనిచ్చినా రు. ఈనిధినుండి మంచికృషి ఉపకరణము లులేనివారలు వాటిని, ఎద్దులుకావలసిన వారలు ఎద్దులనుకొనుటకుకూడ ఋణ ము తీయవచ్చునన్నచో ఇంకను బాగుం డును.

ఈ ౨౦లక్షల రూపాయలు ఇన్ని ప్రయోజనములకు చాలునాయను సంశ యము తెల్పుటకు అవసరమగుకృషీవలు లసంఖ్య, వారలస్థితి మున్నగునవి మా కిపుడు లభించలేదు. అదియునుగాక ఈ ఋణసహాయముయొక్క ప్రాశస్త్యపరి మాణమును నిర్ణయించుటకు, పోయిన అయిదారేండ్లలో ప్రతిసంవత్సరము ఆర్థి కదుస్థితికారణముచే రైతులకెంతవరకు ఋణములీయబడినది, మాఫీలొసగబడి నది, బకాయిందారులన్నుగహించబడినది తెలిసిననేగాని సరిగానిర్ణయించుటకు వీ లుండదు. అయినను ఇపుడుప్రకటించిన ౭౦లక్షల మాఫీలతో గ్రామోద్ధరణ కుసంబంధించిన వివిధకార్యములను స్థిర మైన ఆస్తిభారముపైనుంచి క్రమముత ప్పక సాగుచుండునట్లు చేయుటకై ప్ర త్యేకముగఅనుమతించబడిన ఒకకోటిరూ పాయలను కలిపిచూచిన, సంస్థానపు సా లీనాఆదాయములో దాదాపుఇంలో నవ వంతు ఋణములకు వినియోగించబడుట సామాన్యమైనవిషయముకాదు.

అంతగొప్ప భారత దేశ ప్రభుత్వమం తయు గ్రామోద్ధరణకై ఒకకోటిరూపా యలను ఇచ్చియుండ, అంత దేశములో నొకచిన్నభాగమగు నీసంస్థానము ఒ క్కటియే ఇంతపెద్దమొత్తమును వ్యయ పరుపదలచుట ఇతర సంస్థానములకైన నాదర్శముగనుండదగినవిషయము.

"తహ్‌బాజారీ"

పూర్వము హైదరాబాదు నగరము లో నానావిధములగు పన్నులుండెను కులాంపగోషుపన్ను అనియు, నక్కీపన్ను అనియు, గర్‌గడ్డీపన్ను అనియు, జర్రీప న్ను అనియు, తైబజారీపన్ను అనియు, ఇం కను నానావిధములగు పన్నులుండెను. అందీ ఆరుపన్నులవిషయములో మాల్గు జారీ సదరుల్మహాం కచ్చేరీనుండి ౧౩ రంజాన్ ౧౨౬౯ హిజ్రీలోనే ఇవి అ న్యాయపుపన్నులనియు, ఇవి తీసివేయబ డుచున్నవనియు ఒక "రూబ్కారు" ఆజ్ఞ అయియుండెను. తైబజారీఅనగా నగర ములోనికివచ్చిన సరుకులబండ్లపై బండీ కింత దినముపన్ను అని నిర్ణయించి వసూ లుచేసుకొనబడునది ఆపన్ను చెల్లించువర కు బండినుండి సరుకు క్రిందికిదించుటకు వీలులేదు.

అట్లుండియు నగరములోనిసఫాయీ హద్దులలో ఈతైబజారీపన్ను యథారీతి గా వసూలుచేయబడుచుండగా, ౭ ఆ బాన్ ౧౩౪౫ ఫసలినాటి సఫాయివార సమావేశములో "తైబజారీ" ఇకముందు వసూలుచేయమని తీర్మానించిరి. ఇది బాగుగానేయున్నది.

ఈతీర్మానము సఫాయీహద్దులలో మాత్రమే ఉండునని తేలినప్పటికిని, హై దరాబాదునగరములోనే సఫాయీహ ద్దులలోనే శ్రీనిజాంప్రభువుగారి స్వంతఆ స్తి అనిపించుకొనిన "బాజారాత్" శాఖ కలదు, ఈబాజారాతులో ౧౪ వాడలు ఏర్పాటుగానున్నవి (౧)అలీగంజి, ౨ పంచ్‌మహాల్లా, (౩)జౌహారీబజారు, (౪) జరీచబుతాహీర్, (౫) చార్‌మహల్, (౬) సులేమాన్‌బాజార్, (౭)ఇనాం గంజు, (౮)మీర్‌చౌకు, (౯) అఫజల్ గంజు,(౧౦)కోల్సావాడి, (౧౧)ఉస్మాన్ గంజు, (౧౨) దిలావర్‌గంజు, (౧౩)బేబీ గంజు, (౧౪) ఉష్మాబాజారు ఈవదు నాల్గింటిలో అన్నికానున్నను కొన్నియై నను సఫాయివారి హద్దులలోనున్నవి ఈ బాజారాతుశాఖనుండి యిప్పటికిని తైబాజారీ వసూలుచేయబడుచున్నది ఇ ట్టివసూళ్లవలన పల్లెటూరిజనులకు నష్ట మేకాక కష్టముకూడా కలుగుచున్నది

ఈ తైబాజారీ "బాజారాతు" లలోకూడ నిలిపివేయుబడుటకునిర్ణయించబడియుండె నా, లేదా? సఫాయీవారి అధికారము ఈబాజారాతుకు తైబాజారీహద్దువరకు వర్తించునా? వర్తించకపోయిన, బాజా రాతువారు తైబాజారీమంచిదని తలతు రా, మంచిదికాదని తలతురా? మంచిద నితలచిన పూర్వము మాల్గుజారీవారు న్ను ఇప్పుడు సఫాయీవారున్ను చెడ్డద ని ఎట్లునిర్ణయించిరి? చెడ్డదని తలచిన, బందుచేయుమనా చేసిన, ఎప్పటినుండి? ఈవివరములను ప్రభుత్వప్రకటనశాఖవా రు గ్రామజనుల క్షేమార్థమై త్వరలో ప్ర కటింతురని మనవి.

ఐదవ ఆంధ్ర మహాసభ; మహిళా మహాసభ

షాద్‌నగరంలో (రైల్వేస్టేషన్)

౧౨,౧౩,౧౪ బహమన్, ౧౩౪౬ ఫ. (మార్గశిర శు॥ ౭-౮-౯) తేదులలో జరుగును.

అధ్యక్షులు:

శ్రీయుత కొండా వేంకటరంగారెడ్డిగారు హైకోర్టువకీలు

అధ్యక్షురాలు:

శ్రీమతి బూర్గుల అనంతలక్ష్మీదేవిగారు

సోదర సోదరీమణులు సభయందు పాల్గొన ప్రార్థన

ఆహ్వాన సంఘకార్యాలయము షాద్‌నగరం N. S. R.	వేంకట నారాయణరెడ్డి-అధ్యక్షులు, బూర్గుల వెంకటేశ్వరరావు కార్యదర్శి.

కొన్ని విద్యావిషయ వ్యయములు

హైదరాబాదు, అజాదు ౨౯

ఇటీవల ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలకు గాను పార్సిపుస్తకములు [దవుతేసువ్వం,చహా ర్రుం, పంజుంఅనుపేర్లచే]తయారుచేయుటగా ను విద్యాశాఖవారు నియమించిన,ఉస్మానియా విద్యాపీఠ పార్సిఆచార్యులగు జనాబుమహమ్మదు నిజాముద్దీన్‌గారికి రు౭౦౦లు, మౌల్విఅబుల్ మహాసన్‌ఖాన్‌గారికి రు౧౨౦౦లు, "ఫర్హంగ్ నిజాం"రచయితయగు అఖానయ్యదుమహమ్మ దలిగారికి రు౯౦౦లు ఉస్మానియా విద్యాపీఠప అరబ్బీఆచార్యులగు మౌల్విసయ్యదు మహమ్మదు గులాం నబీగారికి రు౯౨౦లు మరియు సిటీకళా శాల లెక్చరారులగు మౌల్విసయ్యదు మహమ్మ దు ఎం. ఏ.,గారికి రు౯౦లు విద్యాశాఖ పక్షమున నొసంగిరి

ప్లేగుశాఖవారి కార్యక్రమము

అజూరు, ౨౭

హైదరాబాదు ప్లేగుశాఖవారు ఈ దిగువతే దులలో రాత్రిగం ౭లకు ఆయాస్థలములలో వ ర్షములేనిచో ప్లేగునుండితప్పించుకొను విధా నములను మాజికులాంతరుద్వారా బోధింతు రు. కావునఎల్లరు లాభముపొందుటకుగాను ప్ర కటించుటకు మాకుపంపియున్నారు

౧. చౌరాహెజన్ని బుధవారము డై ౭ వ తేది
౨ మలకపేట „ డై ౧౪వ తేది
౩ ఖాజీపురము గురువారము డై ౨౨వ తేది

శిశు చికిత్సాలయమునకై ప్రభువుగారి ఫర్మాను

హైదరాబాదు,అజూరు ౨౯

నిజాంప్రభువరేణ్యుని రజతోత్సవ సందర్భ మున ప్రదర్శింపబోవు అవసరములగు ప్రదర్శ నములకై వెచ్చించు ద్రవ్యమునంతయు ఈకార్య నిర్వాహక సంఘమువారు తగువిధమున విలో చించి వ్యయములతగ్గించుటకును, ఆప్రదర్శన ములలో ముఖ్యములగువాటిని మాత్రమే జరిపి ఇట్లు పొదుపుచేయగలుద్రవ్యముతో హైదరాబాదు స్థానికప్రజలకుగాను ఇటీవల నిర్మించబడనైన శా శ్వతానుని స్మారకచిహ్నముగా, బాలకాల మునుండి గుణ్యాపదరమని అందోళన చేయబ డుచున్న శిశుచికిత్సాలయంటి ముఖ్యమైనసహా కారసంస్థలు నెలకొలుపవలెనని నిజాంప్రభువు గారు ఆజ్ఞాపించియున్నారు ఈఆజ్ఞ సాయము తో మంత్రివర్గమువారుకూడా ఏకీభవించిరి.

తుంగభద్రా ప్రాజెక్టు సలహా అధికారి

నిజాం ప్రభుత్వమువారు అక్సరలీఖాన్ బా కిష్టరుగారిని తుంగభద్ర ప్రాజెక్టు సలహాదారు నిగా నియమించిరి

రైల్వేలైనుల పునరుద్ధరణ

నిజాంసంస్థాన రైల్వేవారు ఈక్రిందిప్రక ట నగావించిరి —

డోర్నకలు, బెజవాడపక్షములలో బోనకల్లు మధిరమధ్య మున్నటి తుంభవర్షముచేపడినగండి పునరుద్ధరణచేయబడుచున్నది డిస్లోకియార్లు ఎక్సు ప్రెస్సు అక్టోబరు ౨౯ తేదినాడు ఈలైనుమీదు గావెళ్ళినది ఇదివరకటవలెనే ఇతరబండ్లుగూడా నడచుచున్నవి

ఉద్యోగ విషయములు

శ్రీ సిటీశాఖ అసిస్టెంటుఇంజనీరుయగు మిస్టర్ ఎం డి నాగ్గల్‌గారి ఉద్యోగకాలములో మరి ౧౦నెలలు మొహతు ౧౪౬వ తేది ౧౩౪౬ ఫ నుం డి అమర్దాదు ౧౭వ తేది ౧౩౪౭ ఫ.వరకు పొ డిగించిరి

ఇటీవల సదరుమహాసభలో జరిగిన మాతన స్కీముననుసరించి, మద్రాసు సదరు మహాసభయందు న మౌల్వి ఆటిక్‌వాషన్‌గారిని అర్థికశాఖలో అధ్యాపకులుగా నియమించుటకు తెలియు చున్నది.

ప్రభుత్వప్రకటనశాఖలో మద్రాసుగారియు న్న మౌల్విగులాం సక్సగ్రీనుగారిని సహాకారమద మశాఖకుమార్చుటకు ప్రభుత్వమువారిలో పవా కొన్ని సంఘములో నుండగా... శ్రీయుత ఆదిత్యం గారును నియమింపబడనని తెలియుచు న్నది.

[౩ వ పేజీ తరువాయి]

ట్రి దీనిని బి యల్. చౌబేగారు ఆమోదించిరి. తుదకు ఈతీర్మానము అంగీకరించబడెను

హిందూస్థానీభాష

తర్వాత మౌల్వీ మహమ్మదు ఆలీ మొద్దీన్‌గారు అన్సారి బి ఏ, ఎల్ ఎల్, బి. గారు రెండుతీర్మానముల ప్రవేశపెట్టిరి,

౧ భారతదేశము మరియు హైదరాబాదు యొక్క సంయుక్త భాషయైన "హిందూస్తానీ" ని గురించి ఆలోచనలు జరుపుట,

౨ భారతదేశపు మరియు హైదరాబాదు యొక్క రోమను లిపిలో వ్రాయుటగురించి ఆలోచించుట

౧ వతీర్మానము ను డా॥ మహమ్మదు హుసేను గారు ౨ వతీర్మానము ను షంకర్జీ బి ఏ, గారలు బలపరిచిరి మౌల్వీ మహమ్మదు గౌసు గారు ౧వతీర్మానము మవిపరీత పట్టుదలమన సభవారు ఉర్దూ ఉపయోగించుటకు బదులు హిందుస్థానీనే ఉపయోగించవలసినదిగా పట్టుదల సభవారిని కోరుచున్నామని సవరణచేసిరి ఇదియునుగాక నవాబు అహమదలీఖాన్ గారు ౨ వ తీర్మానమునకు ప్రతికూలించుచు, ౧వ తీర్మానములో కొంతసవరణజూపిరి మీర్ అక్బరలీఖాన్ గారు బారిష్టరు రెండుతీర్మానములకుకూడా ప్రతికూలించిరి అబ్దుల్ ఖాదరు జీలానిగారు, శ్రీయుత పి యల్ చౌబే, ఖాజాహమీద్ అహమదు ఖాన్, మరియు అబ్దుల్ సలాంగార్లు ౨వ తీర్మానమునకు ప్రతికూలించుచు, కొంత మెచ్చుకొంచిరి

ఈతీర్మానముగురించి ఆధ్యక్షులవారు శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారు బి.ఏ ,ఎల్ ఎల్ ,బిగారిని తమఅభిప్రాయమును తెలుపవలసినదిగా కోరిరి దానిపై శ్రీయుతులు తాము రెండుతీర్మానములనుకూడా ఆమోదించుచున్నాననిచెప్పిరి తుదకు అధ్యక్షులవారు రెండు తీర్మానములనుగూడ వేరువేరుగాఓట్లు కోరగా ౧వ తీర్మానమును సవరణలతో ఆమోదింపబడినది. రెండవతీర్మానము ఓడిపోయినది

తిరిగి ఆజారు ౨౯వ తేది రోజు సాల్గవ సమావేశములో, బొంబాయియూనివర్సిటీ వారు యింగ్లీషు పరీక్షలను తీసివేయవలసినదనియు విద్యాశాఖవారే స్వతః ప్రారంభ, నిర్బంధవిద్యా పరీక్షల తీసుకొనుచుండవలెనదనియు,రాష్ట్ర మందు వృత్తుల నవలంభించువారందరు ప్రభుత్వమునుండి అనుమతిపత్రము [లైసెన్సు] పొందవలెనదని కోరవలెననియు, కొన్ని తీర్మానముల ప్రవేశపెట్టిరి.

తరువాత అధ్యక్షపీఠమునుండి, సౌధ్యమైనంతత్వరలో, సంవత్సరసంచికలను, వార,దిన పత్రికలను వెలువడునటుల ప్రయత్నించవలెననియు, హైదరాబాదు స్త్రీలసభలో ప్రతిపాదింపబడిన [illegible] ... అనంతరము జరుపవలసినదని కోరుచు ... కృతజ్ఞతలతో సభముగిసినది.

ఇరాకులో సైనికప్రభుత్వస్థాపన

మొన్న అక్టోబరు ౨౯వ తేదివాడు ఇరాకు మంత్రివర్గము సైనికులు తిరుగుబాటుచేసెదమని బెదరించగా రాజీనామా నీయవలసివచ్చెను దీనికంతయు కుర్దిష్‌నాయకుడు బేగ్ సెడ్కీ అనువాడు కారకుడట కాని క్రొత్తమంత్రివర్గము లో అతనిపేరలేదు హిక్మత్ సులేమాన్ క్రొత్తప్రభుత్వమందు ప్రధానమంత్రి. ప్రాతమంత్రులు దేశమువదలిపోయినారు ప్రాతమంత్రివర్గములో దేశరక్షణశాఖమంత్రియు, క్రొత్త మంత్రివర్గమునకు చాలప్రతికూలుడునునగు జనరల్ జాఫర్ పాషా లాస్కరీగారు దాగియుండగా ౩౧వ తేదివాడు చంపబడినట్లు వార్తలువచ్చినవి ఆదేరోజు ఇరాక్ చక్రవర్తిగారు ప్రస్తుతమున్న శాసనసభనురద్దుచేసి క్రొత్తఎన్నికలు జరుగవలెనని ప్రభుత్వాజ్ఞపై సంతకముపెట్టినాడు ఈతిరుగుబాటురహస్యము రాబోవుసంచికలో చర్చించబడును.

చీనాలోకూడ రెండుపార్టీలు

చైనా పరిస్థితులఅధినాయకుడగు జనరల్ చాంగ్ కేషేకుగారి కుడిభుజమువంటివాడును, హోపీరాష్ట్రమునకు గవర్నరగు జనరలుయాంగ్ యూంగ్ తాయిగారు చీనాశత్రువైన జపానుపై వైరముసాధించుటకు మారుగా జపాను ప్రభుత్వముతో రాజీకుదుర్చుకొన చూచుచున్నవర్గములో నీగవర్నరుకూడా చేరియుండుట వలన నొకదుండగుడు హత్యగావించెను ఆరెస్టుగావింపబడినతర్వాత హత్యకుపైకారణమే యని హంతకుడొప్పుకొనెను, ఇపుడు జపానువివాదములు సర్దుబాటుచేసికొన చూచుపార్టీయును, అట్లుచేయుట ఆత్మగౌరవముకాదను పార్టీయును రెండుఃధములుగా చీనాలో ఏర్పడినవి విరుద్ధపార్టీయువకులచే నిండియున్నది.

స్పెయిను ప్రభుత్వము ప్రధాన నగరము వదలుట

పోయిన నాలుగురోజులలో స్పెయినులో జరుగుచున్న యుద్ధస్థితినిగూర్చి విప్లవకారులు ప్రకటించినవార్తలే వచ్చినవి స్పెయిను ప్రభుత్వమువారు ఇదంతయు నిజమేనని ఒప్పుకొనవది లేనిదియు తెలియుటలేదు ఈ వార్తలనే నమ్మిచో ౩౧ అక్టోబరునాడు స్పెయిను ప్రభుత్వ మంత్రివర్గమువారిలో క్యాబల్లెరో అనువారు తప్ప తక్కినవారలందరును ప్రధాన నగరమగు మాడ్రిడునువదలి బార్సెలోనాకుపోయిరి కాబల్లెరోగారు మాడ్రిడునైపునకు సేనలను సమకూర్చిపంపు పనులను పరిశీలించుచున్నారు విప్లవకారులు ఆదేరోజు మాడ్రిడుపై తిరుగుబాడికి పూనుకొని పార్లా స్క్వామాసీన్, వాల్డెమోరోఅను స్థలములను వశపరచుకొని, మాడ్రిడునుండి టొలిడో దుకుపోవుమార్గమునను, అరంగూయెజుకుపోవు మార్గమునను నడచుచు ౧వనవంబరు నాటికి మాడ్రిడుకు సైబుతిరికనపదిమైళ్ళ దూరాన విల్లానివియోసాను వశపరచికొని అరంగూయెజురోడ్డుమీద మాడ్రిడు పరిసరపు ట్రాంబండ్లు ఆగుచోటికి ౩మైళ్ళదూరమునుండిరి ఉత్తరాన గ్వాదిలామా పర్వతములలో లియట్ కొనమునుండా నడచిపోయి ఎస్కోరియల్ ను స్వాధీనపరచుకొనుటకు ముఖ్యములగు స్థావరములన్నిటిని ౩నవంబరు నాటికి ఆక్రమించిరి జెటాఫీ వైపు మూడు మైళ్ళదూరాన ఫ్లానెజా లాబ్రాడును పట్టుకొనిరి పట్టుకొన్నచోట్లలోనంతయు సంరక్షణార్థము ఆయుధములనుంచిరి ప్రభుత్వసేనలనుండి సైనికులు కొందరుద్రోహముచేసి లేచిపోవుచున్నట్లు విప్లవసేనలఅధికారి రూటరుకు తెల్పెను నవంబరు ౨వ తేదివాడు ఉదయము ౯ గంటలవేళను సాయంకాలము ౫ గంటలవేళను ఇట్లు రెండుసార్లు బాంబులువేయబడెను. మొదటిసారి ముగ్గురుపురుషులు, ఇద్దరు స్త్రీలు ముగ్గురుబిడ్డలు మరణించిరి.

స్పెయినులో యుద్ధము

౨౭ అక్టోబరునాడు రెండుస్పెయిను ఓడలు మాల్టాలోదిగెను. అక్టోబరు ౨౯వ తేదినాటి పరిస్థితులను జూడగా ఇటలీసేనలు బాల్కానిక్ ప్రాంతపుదీవులను వశపరచుకొన్నట్లును, నవంబరు ౩వ తేది, రవతేదీల రోజులలో బార్సెలోనా, క్యాటలన్ తీరములను ఎదిరించుటకై తయారగుచున్నట్లును సూచనలుండెను. ౨౯వ తేదినాడు స్పెయిను ప్రభుత్వమువారు ౨౦-౨౫ ఏండ్లవయస్సులకు మధ్యనుండువారలందరు సేనలో చేరటకు ఆజ్ఞచేసిరి తాలవేరలో తిరుగుబాటుదారుల విమానాశయముపై ప్రభుత్వపుసేనలు బాంబులువేసెను ౨౯వ తేదినాటికి మాడ్రిడుకు అన్నివైపులను ప్రభుత్వపుసేనలు ఆక్రమించినవి దక్షిణమునను, సైయుటిడిల్ టొరెజాన్ వలాస్కో, టొరెజాన్ డి ఆర్డోజా, సెసెనా అను విప్లవకేంద్రము లను ప్రభుత్వమువారు వశపరచుకొని, హుయెస్కాలో ప్రవేశించినవి ౩౧వ తేదినాడు విప్లవకారులు మాడ్రిడ్‌పై బాంబులువేసి నిరపరాధులనవేకులనుచంపిరి ఇంతవరకు ఏసంగతి తేలకపోయినను పోర్చుగీసు ప్రభుత్వమువారు విప్లవసేనానాయకుడగు జనరల్ ఫ్రాంకోగారిని స్పెయిను అధిపతిగా ప్రకటించిరి

స్పెయిను ప్రభుత్వపక్షమునకు రష్యాలో ద్రవ్యసహాయము చందాలు చేయుచున్నారు రష్యానుండి సేనలు ముఖ్యముగా [illegible] వచ్చుచున్నవని [illegible] చెప్పుచున్నది కాని రష్యావారు సేనలనుపంపుచుండుట లేదనుచున్నారు

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతానంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

కమలాదేవి ఛటోపాధ్యాయ.

—

బ్రసెల్సునందు జరుగబోవు అంతర్జాతీయ మహాశాంతిమహాసభకు భారత ప్రతినిధిగా పోవలెనని యున్న శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయగారికి ప్రభుత్వమువారు యూరోపునకు పోవుటకు ప్యాస్ పోర్టు ఇవ్వ నిరాకరించిరనియు తెలియుచున్నది.

—

[illegible] శ్రీ [illegible]
[illegible]

[illegible] లింగం, ఆయ్యవార్లంగారిచే ప్రతిష్ఠింపబడిన శ్రీమదీశ్వర [illegible] శివస్థానమున [illegible] ప్రారంభించబడెను.

ఇప్పుడు పాఠశాల మేడలపైని భాగం [illegible] కొట్టుబడెను, అయ్యవార్లంగారిచే [illegible] మంది విద్యార్థులకు చెప్పుకొనబడెను [illegible]



రైతులకు ౬౦ లక్షల మాఫీలు

గ్రామ పునర్నిర్మాణమునకు ఒకకోటి రూపాయలు

గ్వాలియరు సంస్థానాధిపతి పట్టాభిషేకోత్సవములో ప్రకటన

ఇంతవరకు బాలుడుగానుండుటచే సింహాసనమెక్కని గ్వాలియరు ప్రభువగు జివాజీరావు సింధియా మహారాజాగారి పట్టాభిషేక మహోత్సవము అనేక వైభవములతో, యథా సంప్రదాయముగా ఈ నవంబరు నెల [illegible] గ్వాలియరులో జరిగినది. వైస్రాయి లిన్లిత్గో ప్రభువుగారు దురోజే ఖార్యతో కూడవచ్చి మహారాజాగారిని పట్టభిషిక్తుని జేసి, ఉత్సవము ముగిసినవెంటనే వెడలిరి.

ఈసందర్భమున దర్బారులో మహారాజాగారు తమ పూర్వులందు తమపక్షమున రాజ్యమును పాలించిన తిమతల్లిగారిని రిజెన్సీ కౌన్సిలును అభినందించి, ముందు తమ విధానమును గురించి చెప్పినవిషయములు గమనించదగినవి.

మహారాజాగారు రైతులు రాజ్యమునకు వెన్నెముకవంటివారని చెప్పిరి. అతికరువు స్థితివచ్చినందున కాలకములో శిస్తు కొంతవరకు తగ్గించుటకై [౧] వారలకు ఇయ్యవలసిన [illegible] మాఫీచేసిరి [౨] ప్రస్తుతపు అవరకుండుటకు మాఫీచేసిరి. [౨] ప్రస్తుతపు స్థితులలో రైతులకు మంచియిచ్చును, విత్తనములు కొనుటకు ద్రవ్యసహాయమును వడ్డిలేనివిధముగ ఇచ్చుటకు అప్పులనిచ్చుటకుగాను ౧౦ లక్షల రూపాయలను ప్రత్యేకించిరి, [౩] గ్రామపునర్నిర్మాణోద్యమమును సుస్థిరముగ నెలకొల్పి క్రమముతప్పక సాగునట్లు చేయుటకై ఒక కోటి రూపాయలను ప్రత్యేకించిరి.

ధాన్యముల ధరలు పడిపోవుటచే రాజ్యములో పెద్దపెద్ద జమీందారులకుకూడ దెబ్బతగిలినది కనుక ఈక్రింది సౌకర్యములను వారలకొరకు ప్రకటించిరి—

[౧] ఒక సంవత్సరమునకు జమీందారుల నుండి రావలసిన టంకా అనుదానిని మాఫీ చేయుట. కాని కుమ్మక్కీని పాలుగుభాగములుగ జేసి సంవత్సరమున కొక్కొక భాగము వంతున వసూలుచేయుదురు. [౨] [illegible] అపురాధు [illegible] దీనిని తిర్గిచేసినచో ఆ మొత్తమును వసూలు చేయబడదు. [౩] ఇది వెల్లించక పోయినచో వారల వాదమునువిని ఒక సంవత్సరములోగా నివేదించుటకు సంఘము ఏర్పాటు చేయబడినది.

ఇంతేగాక మహారాజాగారు శివపురి, మోరావాసగిరముల నీటి సౌకర్యములకును, ఉభయిని మాజఫ్పూరు మన్నాపూరు, నగరములకు మురుగు నీటికాల్వల సౌకర్యములకును వేయుబడిన ప్రణాళికలను ఆమోదించిరి.

తుదకు ప్రజలకు సందేశమొసంగుచు ప్రజలుకోసము, తమమిత్రుని నెలియంగవలెననియు, తమప్రజలలో అతిదరిద్రులగువారల జీవితమును సకలవిధముల బాగుపరచుటకు తాము సకలవిధముల శ్రద్ధవహించగలననియు, ప్రజలకందరికిని న్యాయము, నిష్పక్షపాతముగను, వేగముగను లభించునట్లు చూడగలననియు, మంచివిద్యను, వైద్యసహాయమును అందరికినిసులభముగ అందుబాటులోనుండునట్లు చేయగలననియు, వాణిజ్యమును, సంస్థాన పరిశ్రమలను సకలవిధముల వృద్ధిపొందించగలననియు చెప్పిరి.

[గ్వాలియర్ సంస్థానము బ్రిటిషిండియా రాష్ట్రములగు మధ్యరాష్ట్రములకు వాయవ్యదిశను, సంయుక్తరాష్ట్రములకు దక్షిణమునను ఉండు పెద్ద సంస్థానము. మహారాజాగారు సంస్థానమునకు నవలెనే ఈసంస్థానమునందును బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధి యొకరుండెదరు.

ఈసంస్థానము యొక్క వైశాల్యము ౨౬౩౬౭ చదరపుమైళ్లు. జనసంఖ్య ౩౫౨౩౦౭౦ ౧౯౩౧లెక్కలప్రకారము. ౬ పంది ము [illegible] సంస్థానప్రభుత్వాదాయము సంవత్సరమున ౧కోటి రూ ౨౪౧౫౫౦౦౦ ఉంటుండును. సంవత్సరములో దాదాపు రూ ౨౦౬౨౦౦౦౦లు వ్యయము జరుగుచుండును. ఈసంస్థానప్రభువునకు ౨౧ తోపుల సలామి గౌరవము గలదు.

ఇప్పటి సంస్థానమున పట్టాభిషిక్తుడగు రాజా ౧౯౧౬ జూను ౧౯౧౬లో జన్మించెను ౧౯౨౫లో నాడు రాజ్యాధికారము పొందెను. కాని అప్పటికి వయస్సుచిన్నదగుటచే ఇతని పక్షమున రాజ్యపాలనమును ఇతనితల్లి యొక్క అధ్యక్షతన కౌన్సిలు నిర్వహించెను.

ఈరాజా సింధియావంశమునకు చెందినవాడు. ఈసింధియావంశ మూలపురుషుడగు రాణోజీ పూర్వము పేష్వా కొలువులో నుండెడివాడు. ఇట్లు సాయంగాలోనుండి క్రమక్రమముగ మహారాష్ట్రనాయకుడై మాళవదేశములో రాజ్యము సంపాదించెను. ఇదే రాజ్యబీజము క్రమక్రమముగ అభివృద్ధియయ్యెను.

ఈవంశస్థులలో ప్రసిద్ధులు రాణోజీకొడుకు, మహదుజీతర్వాత అధికారమునకు వచ్చిన మహదాజీసింధియా ఢిల్లీచక్రవర్తిని వశపరచుకొనెను. పిదప ఈరాజ్యమునకువచ్చిన దౌలత్ రావుమహారాజా ౧౮౦౩లో బ్రిటిషుప్రభుత్వముతో చేర్పరచుకొనిన సంధిని భగ్నముచేసి, బ్రిటిషువారికి [illegible] తరువాత కౌన్సిలుదేశములో రాణి [illegible] ౧౮౫౭ సిపాయిలకలహములో ఈసంస్థానమున సిపాయిలు నాయకుడను తాంతియాతోపే వశపరచుకొని బ్రిటిషువారిని పాలించి [illegible] బ్రిటిషువారికి తోడ్పడినందున బ్రిటిషువారు పాలించిరి ౩ లక్షలరూపాయల ఆదాయము గల [illegible] మన్ను జాగీర్లనిచ్చుటయేగాక గ్వాలియరు కోట [illegible] ప్రకారము అప్పగించబడెను, ౧౮౮౦ కొల్పిందుప్రదేశము ఇచ్చిరి అనుటకు, ౩౭ నుండి ౧౫ వరకును నెమ్మదించుటకు అనుమతించిరి. ఇప్పటిమహారాజుగారి తాత వైస్రాయిగారివద్ద ఉపాధి పెందర్కనము పొందు గౌరవమును, వైస్రాయిగారు తమసంస్థానము చూచుగౌరవమున్ను గలదు.

ఈసంస్థానమునందు గ్రామములలో ఉదయించుచున్న చిన్నచిన్న తగాదాలను, ఫౌజ్దారీవివాదములను పెద్దమనుష్యుల ద్వారా తీర్పించుటకును, గ్రామస్థులను ప్రతిచిన్నవిషయమునకు కోర్టుకెక్కకుండ జేయుటకును గ్రామములను కొన్ని మండలములుగ విభజించి ఒక్కొక్క మండలమునకు పంచాయతిబోర్డు ఏర్పరచబడినది. ఈబోర్డుల వద్ద న్యాయముపొందుటకు కోర్టుఖర్చులేదు. ప్లీడరుండరు.

ఈసంస్థానములో ఇంకొకవిశేషమేమన, ముస్లిం ప్రభుత్వపాలకసంఘములలో [illegible] ముఖ్యము తెలిపి అయుర్వేదవైద్యశాలలను, యునాని ఆస్పత్రులను స్థాపించి నిర్వహించుచున్నారు. ఆయుర్వేదము నేర్చుకొనుటకు ప్రత్యేకముగ కొన్ని పాఠశాలలను స్థాపించియున్నారు.]

కాశ్మీరసంస్థానములో ఫెడరల్ మంత్రి

నవ ఫెడరల్ విధానప్రభుత్వమువారు ఫెడరేషను లో చేరుటవలనివిషయముల నాలోచించుటకై ప్రత్యేకముగ రాజ్యాంగశాఖయను దానిని ఏర్పరచినట్లే, కాశ్మీరసంస్థానములో ఇదేపనికై ప్రత్యేకముగ ఒకమంత్రిపదవిని ఏర్పాటుచేసినారు. దానికిపుడు సర్ [illegible] ఆయన [illegible] నియమితులైరి. వీరు నవంబరు ఆఖరులో [illegible] స్వీకరింతురు. అప్పటికివీరు న్యాయశాఖామంత్రిపదవిని, ప్రజాసభాధ్యక్ష పదవిని సర్ లాల్ గోపాల్ ముఖర్జీకిని, ప్రధానన్యాయమూర్తిపదవిని ఖాన్ బహదూర్ షేక్ అబ్దుల్ [illegible] గారికిని అప్పగింతురు.

ఇండూరులో ఖుషీహాన్యాయస్థానశాసనప్రవరణ

ఇండూరు సంస్థానములో ఇపుడుండు ఖఫా న్యాయస్థానశాసనము [illegible] బ్రిటిషిండియాలోని [illegible] శాస్త్రీయ ఖుషీన్యాయస్థానశాసనమును ౩ట్టి చేయబడినది. [illegible] బ్రిటిషిండియా శాసనములలో చేయబడినమార్పులను లెక్కించవలసినది. ఇపుడుదానిని ప్రస్తుతము బ్రిటిషుయిండియాలోనున్న శాసనముతో సమానముగ చేయుటకై ఒకబిల్లు రాజ్యాంగ ఇండూరుశాసనసభలో ప్రవేశపెట్టదలచినారు.

పాటియాలా ఆస్పత్రి లేడీడాక్టరుభర్త ఆత్మహ[illegible]

బొంబాయిలో జరుగుచుండిన సంస్థానపతి, మంత్రిసమావేశములో పాల్గొనుటకై పాటియాలా మహారాజాగారితోపాటు [illegible] యాలాలోని దఫరిక్ ఆస్పత్రి లేడీ సూపరింటెండెంటు పార్వతీబాయి సాయర్ [illegible] మహారాజాగారి సిబ్బందితో తాజ్ మహలు హోటలులో బసచేసెను. మహారాజాగారి [illegible] దినములో పిడిసెరి ఆమెభర్త బొంబాయి ఒక కమిషనుకంపెనీలో [illegible] పార్వతీబాయి మొదటిభార్య [illegible] వేసికొని అతడు పార్వతీబాయి [illegible] చుటకు తనయింటికిరాగా ఆమె నిరాకరించెను. [illegible] దిగిన హోటలులో ఎందుకు బసచేయు[illegible] అడిగెను. దానికి ఏమిసమాధానము [illegible] ఏమో అతడు కోపముపట్టలేక ఏడ[illegible] విషప్రాషి తినిచచ్చెను బొంబాయి [illegible] పోలీసువారు విచారణ జరుపుచున్నారు.

వివిధవిషయాలు

రెండేళ్లలోపున ప్రపంచయుద్ధము జరుగదు

మదరాసు అక్టోబరు ౨౭ —

కెనడా దేశీయుడగు ప్రొఫెసరు ఏ మెంటు మక్రిస్టలు గొజిగారు జ్యోతిషము చెప్పుటలో అతిసమర్థుడు వీరు ప్రస్తుతము మద్రాసువచ్చియున్నారు వీరిదివరలో ఇండియాకు అయిదుపర్యాయములో వచ్చియుండిరి వీరుకరాచినుండి వెలువడు డెయిలీగెజెటు (౧౯౩౨ ౧౯౩౮ వ తేది)లో జ్యోతిష్యములో ఇటలీఅక్టోబరులో యుద్ధమునకు ఎక్రమించునని తెలిపినది ఇచ్చటివిలేఖరులకుచూపెను. ఇదియునుగాక, యుద్ధమునుగూర్చిన వదంతులు వెలువడుచుండుచున్నను రెండేళ్లలోపుల ప్రపంచయుద్ధముజరుగదనియు, స్పైయినుయుద్ధములో విప్లవకారులకు విజయముకలుగునవియు ఫెయిసుపూరు కాంగ్రెసుమహాసభలో కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరింపవలెననుతీర్మానము ఆమోదింపబడుననియు ప్రొఫెసరుగారు "హిందూ" విలేఖరితో తెలిపిరి

ఇంగ్లాండులో తుఫాను

లండను అక్టోబరు ౨౭ —

ఉత్తరసముద్రమున తుఫాను చెలరేగి వాల్లు ష్టీమరులు మునిగిపోయినటులను, విర్మాశమ్య మగు హెర్పెయిడ్సు అనుద్వీపమునకు కొట్టుకొనిఒకష్టీమరు మునిగిపోయి దానిలోనున్న ప్రయాణీకులు మాత్రము ఒడ్డు చేరగలిగిరనియు ౫౧౭ మంది నీటమునుగుటయు ౧౧ మంది మరణించుటయు జరిగియుండెననియు రూటరువార్తలవ తెలియుచున్నది

శైలేంద్రనాథ ఘోషుగారు ఇండియాకు రానున్నారు

కలకత్తా, అక్టోబరు ౨౫ —

ఇకమీదట విప్లవోద్యమమున పాల్గొనని వాషింగ్టను బ్రిటిషురాయబారికి వ్రాసి యిచ్చినచో అమెరికానుండి ఇండియాకు వెళ్లవచ్చునని ఇండియాప్రభుత్వమువారు వాషింగ్టను బ్రిటిషురాయబారవర్గమునకు వ్రాసియున్నారని ఘోషుగారి కెరిగించగా వారు అంగీకరించియున్నారు

వీరు అమెరికా స్త్రీనొకదానిని పెండ్లాడియున్నారు అమెవలన ఇరువురుకుమారులుకూడాగలిగిరి

ఘోషుగారు నవంబరు తేది న్యూయార్కునుంచి బయలుదేరి డిసంబరు ౩వ తేదికి కరాచి చేరెదరు.

మూక్ మోహాక్ అప్పీలు

చక్రవర్తిగారిపై రివాల్వరు ప్రేల్చినందుకు గాను చేరకుడగు మూక్ మోహాక్ శిక్షవేయగా అప్పీలుచేసెను అప్పీలుత్రోసి వేయబడినది

సంస్థానములు—ఫెడరేషన్

తిరువాన్కూరు మరియు కొచ్చిన్ సంస్థానములు ఫెడరేషన్ లో చేరుటనుగూర్చి సంప్రదించుటకుగాను నవంబరు ౨౩ వ తేదిని బ్రిటిషుప్రతినిధులు ముగ్గురు తిరువనంతపురమునకు విచ్చేసి నవంబరు ౩౦ వతేదివరకు ఇక్కడనే వుందురు డిసంబరు ౧ వ తేది కొచ్చిన్ చేరుదురు అటనుండి ౪ వతేది గృహోన్ముఖులౌదురు

దేశాభివృద్ధికి హిందూమహామ్మదీయ సహకారమత్యావసరము

ముస్లింరాజకీయసభలో షౌకతలీగారి అధ్యక్షోపన్యాసము

నాగపూరు, అక్టోబరు ౨౪ —

మధ్యరాష్ట్రముస్లిము రాజకీయమహాసభకు అధ్యక్షతవహించుచు మౌలానా షౌకతాలీ గారు హిందూమహామ్మదీయులకు చక్కని హితోపదేశము చేసిరి

"అధికసంఖ్యాకులగు హిందువులును, అల్పసంఖ్యాకులగు ముస్లిములును మహ్మదీయులు కలిసి సాగనిచో ముందుకపోకగా అడుగైనను వేయజాలరు బొంబాయిదురంతములు హృదయములను భేదించుచున్నవి ఒకరినొకరు హింసించుకొనుటవలన ఏమిలాభము పొందగలిగిరి!

"అధికసంఖ్యాకులకు అల్పసంఖ్యాకులపై సోదరభావములేనిచో స్వపరిపాలనము అసంభవము మనము రాజ్యాంగము నములుజరుపవలెను

పరిపాలించుశక్తిని దృఢపరుచుకొనవలెను. అప్పుడు సంపూర్ణ స్వాతంత్ర్యమును మనము కోరవలెను ",

[జనవాణి]

మహిళా మేయరు

మద్రాసు పురపాలకసంఘములో మేయరు ఎన్నికలురానున్నవి ఈసారి స్త్రీని మేయరుగా ఎన్ను కొను ప్రయత్నములు తీవ్రముగానున్నటులను, పురపాలకసంఘసభ్యులుగానున్న ముగ్గురు స్త్రీలలో శ్రీమతి అమ్ముస్వామి నాథన్ పతిగారికట్టిఅవకాశము కల్గునని తలచబడుచున్నది

హిందూయువతులకు గాంధీ సందేశము

స్త్రీవిద్య స్త్రీలలో ఉన్న శక్తులను వృద్ధిచేయుటకే ఉపయోగపడవలెను

అహమ్మదాబాదు, అక్టోబరు ౩౦.

గాంధీజీ పురపాలకసంఘమువారు, స్థాపించిన బాలికాపాఠశాల ప్రారంభోత్సవమును జరుపుచు ఇట్లనిరి

"స్త్రీవిద్య, స్త్రీలనగ ఉద్యోగమునేయుట నుపకరింపవలెను. అస్వతంత్రులై అదర్శప్రాయమగు జీవితములను గడుపుటకు సాయపడవలెను "

పాఠశాల విజయ వంతమగుగాతయని దీవించుచు ఉపన్యాసమును ముగించిరి

మహాత్ముడిచటకు రాగానే మిల్లు యజమానులసంఘమున కధ్యక్షులగు కస్తూరిభాయ్ లాల్ భాయ్ గారు సందర్శించిరి.

గాంధి. గఫూర్ ఖాన్, బజాజ్ గారలు అహమ్మదాబాద్ వచ్చినవెంటనే నడియాడ్ కువెళ్లిరి నడియాడ్ పురపాలక సంఘమువారు గఫూర్ ఖాన్ బజాజ్ గారలకు సన్మానపత్రమునకు సమర్పించిరి

గఫూర్ ఖాన్ గారు సమాధానమొసగుచు దేశమునందు ఒక్కరికంటె ఎక్కువ గాంధీలకు తావులేదనియు, తన్ను సరిహద్దు గాంధియని పిలుచుట మంచిదిగాదనియు తెల్పిరి

"దేశమునందు ఎక్కువగా నాయకులుండుట అవస్థ దాయకము. నాయకులు ఎక్కువైన కొద్దీ అంతః కలహములు వృద్ధియై అసలు సమస్యలను మరచి, స్వార్థముకొరకు పాటుపడుట ఎక్కువగును దేశసమస్యలపై దృష్టిరాదో యగును "

గుజరాత్ సారస్వత సమావేశమునకు మహాత్ముడు అధ్యక్షత వహించును

తేనెటీగల పరిశ్రమ

తిరువాన్కూరు ప్రభుత్వము వారియాజమాన్యమున జరుగుచున్న తేనెటీగలపరిశ్రమాలయములో ఎక్స్పెర్టుగా పనిచేయుచున్న వి ఆర్ థాంప్సన్ గారు ఉన్నతవిద్య నభ్యసించుటకు ఆస్ట్రేలియాకెళ్లుచున్నారు వీరుతిరిగివచ్చునప్పుడు ఆస్ట్రేలియానుండి ఇటాలియన్ తేనెటీగలగుంపులను తిరువాన్కూరునకు తీసికొనివత్తురట. మద్రాసురాజధానిలో తేనెటీగల పరిశ్రమకొరకు ౧౫౨ వేలున్ను, తిరువాన్కూరు పరిశ్రమాభివృద్ధికిగాను ౭ వేలున్ను జి. డి. బిర్లాగారు విరాళములనిచ్చియున్నారు.

"ఎమ్డన్" నౌక

ప్రపంచమహా సంగ్రామములో ప్రఖ్యాతివహించిన "ఎమ్డన్" అను జర్మనునౌక ప్రపంచయానము చేయుటకు బయలుదేరినది బొంబాయికిచేరి న త్వాతకుమారు ౧౦ రోజులు నిలిచియుండునని తెలియుచున్నది.

ఆంధ్ర దేశమున తుపానుచే ఘోర నష్టములు

అక్టోబరు ౨౮వ తేదీ ఉత్తరభాగమున ఉపద్రవము మొదలుకొని ౩౦వ అక్టోబరు గురువారము వరకు యావదాంధ్రదేశమున కుంభవర్షము కురిసెను. కొన్ని కొల్లచోట్ల తుపానుపట్టి రైళ్ళ రాకపోకలకు చాలా ఇబ్బందులు కలిగినవి. పశువుల సంఖ్య చాలా మృతినొందినట్లు తెలియుచున్నది. మద్రాసునకువెళ్ళు ఎక్సుప్రెస్సు ౧౪ గంటల ఆలస్యముగా చేరినది. సంగరాయకొండ రైలుస్టేషను భవనముల కప్పులన్ని ఎగిరిపోయినవి. చాలావరకు రైలుసిగ్నలుస్తంభములు కూలినవి. చిలకలపూడినుండి బందరుకు వెళ్ళుమార్గములో మూడునాలుగుచోట్లలో గండ్లు పడినవి. రైలులో వెళ్లుచున్న కుమారు ౫౦౦ బస్తాలు నీటిపాలైనవి. బెజవాడ-బందరుమధ్య టెలిఫోనుతీగలు చాలావరకు చెడిపోయినవి. బెజవాడనుండి విజయనగరమునకు వెళ్ళురైలు ఆగిపోయియున్నవి. అప్పటి రైలుమార్గములు చెడిపోలేదుకాని తంతితీగలు మాత్రము ధ్వంసమైనవి. బెజవాడకు ఉత్తరభాగమందు సామర్లకోటమధ్య రైలులైను ౧౫ అంగుళములనీటిలో మునిగియుండుటచే రైళ్ళు నిలిచిపోయినవి. ఇప్పుడు అనివార్యముగుటచే యథాప్రకారము నడుచుచున్నవి.

ఆరోజు హైద్రాబాదులో మేఘములు ఆవరించుకొని కొద్దిమునుకుతో ఆగిపోయియుండెను కాని డోర్నకల్లు స్టేషనులమధ్య నొకగండి పడుటచే రైలురాకపోకలు ఆగిపోవునంతస్థితి కలిగెనని తెలియుచున్నది.

గుంతకల్లునకు పేరేచేర్లకును మధ్య రాకపోకలు సరిగా లేనటులను అటుగూండ్లు బండ్లు తలక్రిందులైనటులను తెలియుచున్నది. చాలాచోట్ల గొప్పగొప్పవృక్షములు విరిగి రైలుమార్గములకును, మోటారుమార్గములకును ఆటంకము కలిగియుండుటచే ఇంకను ఆ చెట్లను ప్రక్కకు తీయుటలోనే సరిపోవుచున్నట్లు తెలియుచున్నది. నిజాంరైల్వేమధ్యలో కొన్నిచోట్ల గండ్లుపడుటచే ప్రయాణికులమార్పుసౌకర్యము నిజాము రైల్వేవారు చేయుటచే ఢిల్లీ ఎక్సుప్రెస్సు ఆపివేయబడినటుల ఆక్టోబరు ౩౦వ తేదీ వార్తవలన తెలియుచున్నది. బందరుసముద్రముపొంగి చిలకలపూడిలను గ్రామములోని యిండ్లచుట్టు అరుల ముగులనీరు [illegible]యుండెనని రైల్వేవారికి తెలియవచ్చినది. నెల్లూరులో కూడా వర్షము బాగుగా కురియుచుండెను కాని ఈవాన రైతులకు ఉపకరించునని సంతోషించుచున్నారు. కాకినాడలో ౧౧ అంగుళముల వర్షము కురిసెనని తెలియుచున్నది.

ఉత్తరమద్రాసు సముద్ర తీరమున, ఒరిస్సాలో వర్షము తగ్గుననియు, హైద్రాబాదు, దక్షిణమధ్యరాష్ట్రములలో ౨౪ గంటలలోగా విపరీతముగా వర్షముకురియుననియు సూచింపబడుచున్నది

ఒంగోలుతాలూకా తిన్నన సముద్రములో గల [illegible] సమీపములోగల నౌకపైగాకుగోదాములో ౧౦౦౦పంది బాగియుండిరి గ్రహచారవశాత్తున ఆగోదాము కూలిపడి వారందరు మృతినొందిరి మరలకొందరి [illegible] కూడా కూలిపోయినవి

చీరాలలోగల సాహిత్యలతలను గ్రంథమాల కార్యాలయములోని గ్రంథములును, సాహిత్యలత తైలచిత్రము పాడైపోయినది మొత్తముపై వాల్గుచందల వెలగల పుస్తకములు నాశనమైనవి

బాపట్లలో చాలామంది నిలువనీడలేక తల్లడిల్లుచున్నారు చెట్లన్నియుకూలి బాటల కడ్డముగానుండుటచే నడచుటకే వీలుగాకుండనున్నది బాపట్ల సేవాసమితివారు పశువుల మృతకళేబరముల తీయించుటకును, దోవలోని చెట్లను తీయించుటకును, రాత్రి సమయములందు నిరాధారులగువారికి పెట్రోమాక్సులైట్లసౌకర్యము మొదలగు ఉపకారముల నొసంగుటయందును చాలా కృషిచేసిరి ఇదియుమగాక చందాలు ప్రోగుచేసి రెండువేలకుపైగా బీదలకు అన్నదానము చేసిరి, ఈసమితి కార్యదర్శియగు భట్టిప్రోలు నారాయణరావుగారు అడ్వొకేటువిరాళములు ప్రోగుచేయుటలోని మగ్నులై యున్నారు.

గుంటూరులో రెండుమూడు చోట్ల గోడలు కూలి ఇద్దరుమనుష్యులు మరణించిరి ఎలక్ట్రిక స్తంభములుకొన్ని మెలికలుతిరిగి నేలకూలినవి. గ్రామమంతటనుకరంటుఆపివేయబడెను గ్రామప్రముఖులలో కొందరు భూరివిరాళముల ప్రోగుచేయుటలో శ్రద్ధ వహించుచున్నారు గుంటూరు సుబ్రహ్మణ్యంగారి ధర్మపత్నిగారి జ్ఞాపకార్థము సుమారు ౩౦౦౦మందికి పిండివంటలతో అన్నదానము చేసిరి, వస్త్రవ్యాపారులు కూడా చాలామంది విరివిగా అన్నదానము చేసిరి.

ఆంధ్ర వార్తలు

మతంమార్పుకొనక తప్పదు — విశాఖపట్టణములో కుసుమధర్మన్న కవిగారు

ఆంధ్రరాష్ట్రీయ్యప్రపన్న ఆదిజనసంపూర్ణస్వాతంత్ర్యమహాసభలో కుసుమధర్మన్న కవిగారు తమప్రారంభోపన్యాసములో, మతము మార్చుకొనక పోయినచో, ఆదిజనులచచ్చువదలకపోవుటయేగాక హిందువులతో పొందుకుదురదనియు హిందువు తమను ఆదరించరనియు, కనుక ఏక్దంపతమ్ము సంఘముమార్పుకొనటలోనే ఆనందమనియు వక్కాణించిరి

పిదప కాశేశ్వరరావుగారు గ్రంథాలయముల ప్రాముఖ్యతనుగురించియు, గారపాటి[illegible]నేయులుగారు స్వదేశవస్తువులగురించియు,ఉపన్యసించిరి

తర్వాత మాదెపల్లి రామచంద్రశాస్త్రిగారు ఈభాండాగారమునకు, ఆంధ్రకర్షుడై, సామ్రాజ్యస్థాపకులై ఆంధ్రకళలకువన్నెతెచ్చిన ధీరుడగు శ్రీకృష్ణదేవరాయలపేర నామకరణము చేసిరి

ఆంధ్ర దేశమునకే గ్రంథాలయోద్యమమందు ప్రథమ స్థానము

యార్లగడ్డ వేంకటసుబ్బయ్యగారి భార్యయగు ఈశ్వరమ్మగారు కట్టించినకోలవెన్ను పుస్తకభాండాగార ద్వితీయవార్షికోత్సవము అక్టోబరు ౨౮వ తేదీ నాడు శ్రీయుత విశ్వదాత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరావుగారి అధ్యక్షతన సమావేశమాయెను ఈసమావేశములో శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, మాదెపల్లి రామచంద్రశాస్త్రిగారు మొదలగు ప్రముఖులుకూడాపాల్గొనిరి అధ్యక్షులవారు గ్రంథాలయముల గురించి విమర్శించుచు, హిందూదేశములలోనికల్ల నవఆంధ్రదేశమే ఈగ్రంథాలయోద్యమమందు ప్రథమస్థానమలంకరించియున్నదనియు మహారాజాల పోషణక్రింద బరోడాదేశములో నునక్కన్న ఎక్కువగా ఈఉద్యమము నడుచుచున్నదనియు, వ్యాయామ క్రీడలు, విద్యావిధానము మొదలుగాగలవన్నియు గ్రంథాలయములకు అంగములనియు సెలవిచ్చిరి విదేశములలోజరుగుచున్న జ్ఞానాభివృద్ధి మనదేశమందుజరిగిన కొలదికాలములో మనమెక్కువ విద్యావంతుల మగుదుమనియు అనిరి

అనర్ఘరాఘవము

౫౦౦ ఏండ్లనాటి కవియగు బిజ్జల తిమ్మభూపాలునిచేత ప్రణీతము మురారికృతికి తెనుగు. అత్యుత్తమకవిత ఇప్పుడే వెలువడినది. దొరకుట దుర్లభము మావద్ద ౩౦ ప్రతులు మాత్రమేకలవు పుటలు ౩౫౦. వెల ౧—౨—౦ హాలీ లేక ౧ రూపాయి కల్దారు మాత్రమే. కావలసినవారు టప్పా ఖర్చులతోసహా ౧-౮-౦ హాలీలు మనియార్డరుద్వారా పంపి తెప్పించుకొనగలరు ఈ అద్భుతమైన గ్రంథమును గ్రంథాలయములవారు, కవులు, పండితులు, ముఖ్యముగా తెప్పించుకొనుట అవసరము.

గోలకొండ పత్రికాలయము
తూపుబజారు, హైదరాబాదు-దక్కన్

కొన్ని నాఅభిప్రాయములు

—యౌగంధరాయణుడు

ఆంధ్ర యువజనసంఘ దైన్యము

పోయిన శనివారము గోలకొండ పత్రికలో ప్రకటింపబడిన హైదరాబాదు ఆంధ్రయువజనసంఘ సంయుక్త కార్యదర్శులు తమసంఘ వార్షికోత్సవమునకు సోదరసోదరీమణులను ద్రవ్యసహాయము కోరుటకై ప్రకటించిన అదీనమగు విజ్ఞప్తిని చూచి నామనస్సు కనిమిషము విచారపడినది. ఈఆంధ్ర యువజన సంఘమునకు నిర్దుష్టముగాక అంతకు క్రిందటిపేరు ఖమ్మములో జరిగిన నిజామాంధ్ర మహాసభ సమావేశకాలములోనో లేక ఆదిమునకు చెంటనో పుట్టినది. మొదట ఈసంఘమును ఆపేక్షించినపుడు, అమూల్యపురుషుల ఉద్దేశ్యమేమొ దానిని సాధించుటకు తర్వాత జరిగిన దాదాపు ఈరెండేండ్ల కాలములో జరిగిన చెప్పుకోదగిన వటి కార్యక్రమమేదో ఒకసారి వెనుకకు దృష్టిప్రసరించగా నాకేమియు లెక్కకురాదగినది కనపడుటలేదు ...

[illegible]

శ్రీయుత భాగ్యరెడ్డివర్మగారు

సంగ్రామసింహగారి వ్యాసము

వింతలు విశేషములు

కండ్లతో మాట్లాడుట

వైస్రాయిగారియింటిలో దొంగతనము

వైస్రాయిగారి గృహాయజమానురాలు తన చేసంచిని తనఅలంకారశాలగదిలో పెట్టి భోజనమునకు వెళ్లెను. ఆసంచిలో ౩౧౦౦ రూపాయల ... భోజనము చేసివచ్చేవరకు ఆసంచియొక్క గోచరమగుటచే పోలీసువారి కెరుకపరచిరి

మొసలికడుపులో బంగారునగలు

మైసూరులోని శ్రీరంగపట్టణమువద్ద ... మొసలిచాలామందిని మ్రింగుచుండెను ఇటీవల కొంతమంది ఆసుపత్రులో కాల్చిచంపి, దానికడుపునుండి యొక బంగారుఉంగరము, కంఠీకడియములు, చెవులపోగులు మున్నగునవి బయల్పడినవి

ఆంగుళీయములగ్రుడ్లు

త్రాగినవాడని కనుగొనుటెట్లు?

జర్మనిలో మోటారుప్రమాదము మిక్కుటముగా జరుగుచుండుటచే డ్రైవరులపరీక్ష త్రాగుడుచే చేయుచుండుదురు. ... మోటారు డ్రైవరుయొక్క చెవుల దగ్గరగాని, లేక వ్రేళ్లకొనలయందుగాని ... పరీక్షింతురు

రెండు భార్యల కలియుగకృష్ణుడు

పోలండుదేశీయుడగు ...

... కాలములు (Columns) ...

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు బొంబాయి

యీసంవత్సరము బ్యాంకుయొక్క 1911—1936 సిల్వరుజూబిలీ ఉత్సవము. 25 సంవత్సరములు అభివృద్ధికరముగు బ్యాంకింగుకు ... నైజామురాష్ట్రములోని బ్రాంచీలు

హైదరాబాదు, సికింద్రాబాదు, ఔరంగాబాదు, జాల్నా, సెలూ, రాయచూరు, ... బ్రాంచీలు —ఆగ్రా, అహమదాబాదు, అమృతసర్, కలకత్తా, కొమ్మూరు, ... ఢిల్లీ, ... యీమధ్య దగ్గిరదగ్గిర 50 సబుఆఫీసులు, పేఆఫీసులు ... 40 విజిలు ...

ఇ. థామస్
ఏజంటు. హైదరాబాదు (దక్కను)

ఆర్. ఆర్. గోపాల్

జనరల్ క్లాత్ మర్చంటు

జూబిలీ ఫస్టు ప్రైజ్ మోటారుకారు

1936 మాడల్ పాపులర్ ఫోర్డు మోటారు

జోహరాములో ... వచ్చి చూడండి.

...

ఆర్. కె. ఫోర్ట్
గుడిమల్కాపూర్ 75